# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 07, మార్చి 2026 | 16 పేజీలు




16వ పేజీలో...

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 6 ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్



### ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం..

# విజయవంతం చేయాలి

### మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- మార్చి చివరి నాటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలి..
- సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి..
- పిల్లలకు మధ్యాహ్న భోజనంలో చికెన్ స్థానంలో చేపలు అందిస్తాం....
- 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మంత్రులు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతి నిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలని మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారే ఆది నారాయణ, మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.99 రోజుల కార్యాక్రమంలో చేపట్టే కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరించారు.



2వ పేజీలో...

- ప్రైవేటు గడపలో 'కాసుల' గాయం!
- ఇల్లందు ఆసుపత్రిలో పేదల ప్రాణాలకు వెల
- ప్రభుత్వ జీతం తింటూ ప్రైవేటు వేట..
- నిద్రావస్థలో ఎక్స్ రే
- డాక్టర్ గారు క్లినిక్‌లో భద్రం!
- నొప్పితో విలవిలలాడిన బాధితులు
- వైద్యో నారాయణో హరిః.. కానీ ఇక్కడ వైద్యుడే యమధర్మరాజుకు ప్రతిరూపమా?
- "పేదవాడికి ప్రాణం పోయాల్సిన చోట.. పైసల కోసం ప్రాణం తీస్తున్నారా?"




16 లో..

### సర్కారు దవాఖానాలో..

# 'వైద్యం' మాయం..

**ఇల్లందు, మార్చి 06, ప్రభాతవార్త:**

రెక్కాడితే గానీ డొక్కాడని పేదవాడు.. ఒళ్లు హూనమై, ఎముకలు విరిగి ప్రభుత్వ ఆసుపత్రి మెట్లెక్కితే, అక్కడ అతనికి ఎదురైంది వైద్యం కాదు.. ఒక దారుణమైన ఖివ్యాపారంఖి. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఈ ఉదంతం చూస్తుంటే, మానవత్వం మంటగలిసిందనిపిస్తోంది. ప్రభుత్వ ఖజానా నుండి లక్షల రూపాయల జీతాలు

# ముమ్మరంగా.. శ్రీరామ నవమి ఏర్పాట్లు



2 లో..

- పునర్జీవం పోసుకున్న బాపు బొమ్మలు
- సిద్ధమవుతున్న ఆహ్వాన ఆర్చీలు
- ప్రారంభమైన సెక్టార్ టికెట్లు ఆన్లైన్ సేవలు

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

ఈ నెల 19వ తేదీ నుంచి ఏప్రిల్ 2 తేదీ వరకు జరగనున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు

2వ పేజీలో...

### జాతీయ రహదారిపై ..

# ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు డ్రైవర్లు మృతి

**చంద్రుగొండ, ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో గురువారం రాత్రి 8 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ ఇద్దరు డ్రైవర్లు మృతి చెందినట్లు ఎస్సై శివరామకృష్ణ ఒక ప్రకటనలో

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలి...

## మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి, పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలన్నారు. ఆర్థిక స్థితిగతులు సహకరించకపోయినా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల గడపకు చేరేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. రైతులు పండించే పంటకు బోనస్ అందించి వారిలో విశ్వాసం కల్పించడమే కాకుండా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని అన్నారు. గతంలో మధ్యవర్తులు లబ్ధిదారుల పేరిట మీద ఇండ్లు మంజూరు చేయించుకొని డబ్బులు వసూలు చేసుకున్నారని, నేడు అటువంటి లబ్ధిదారులకు ఇండ్లు లభించకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లలో పేదల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని అన్నారు.క్రీడలలో భవిష్యత్తు ఉంటుందనే భావన యువతకు వచ్చేలా అవసరమైన ఇన్ ఫ్రా అభివృద్ధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గచ్చిబౌలిలో హాకీ క్రీడలు ప్రపంచ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. క్రీడలలో గాయపడిన క్రీడాకారులకు మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి వారం అందించే చికెన్ స్థానంలో చేపలు పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోతులు, కుక్కల సమస్య పరిష్కారం కోసం వాటి సంతానోత్పత్తి నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు ఆధారంగానే ప్రజలలో ప్రభుత్వం పట్ల స్పందన ఉంటుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ సంవత్సరం మొత్తం కొనసాగించాలని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సంయుక్తంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు.

..మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామం, పట్టణానికి చేరువ చేసేందుకు అనుసరించాల్సిన విధానంపై చర్చించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 సెక్టార్ లకు సంబంధించి రూపొందించిన ప్రణాళిక క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కు తహసిల్దార్ క్యాడర్ కు తగ్గకుండా ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలని, వీరు ప్రతి వారానికి ఒకసారి వెళ్లి అక్కడ భోజనం నాణ్యత పరిశీలించాలని, అక్కడ ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. గ్రౌండింగ్ కాని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆసక్తి లేని పక్షంలో అదే గ్రామంలో మరో లబ్ధిదారునికి కేటాయించాలని మంత్రి తెలిపారు. మార్చి చివరి వరకు మొదటి విడత మంజూరు చేసిన ప్రతి ఇల్లు గ్రౌండ్ కావాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా హెల్త్ సెక్టార్ పని తీరు మెరుగ్గా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు అవసరమైన స్టాఫ్ అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఆధారంగా ఈ కార్యక్రమం అమలుకు నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా డ్రైయిన్ వల్ల ఇబ్బందులు ఎక్కడ ఉంటున్నాయో పరిశీలించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మార్చి 12న ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని అన్నారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ సమస్యలు జాయింట్ సర్వే ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షి ంచాలని మంత్రి సూచించారు. ఎకో పార్కుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగంలో చాలా అంశాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పంట మార్పిడి, ఎరువుల, రసాయనాల వినియోగం తగ్గించడం, ఆధునిక సాగు పద్ధతులు వంటి అంశాలను ప్రచారం కల్పించాలని అన్నారు.

..ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ, ముఖ్యమంత్రి సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయి, ఏప్రిల్ 16 న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయిలో, మే 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 10 ప్రత్యేక అంశాలతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్, ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 11 వరకు వైద్య శాఖ, ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు ఎరైవ్ ఎలైవ్ పేరిట రోడ్ సేఫ్టీ కార్యక్రమం, ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, హౌసింగ్, ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు చైల్డ్ సేఫ్టీ, డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, మే 4 నుంచి మే 10 వరకు వ్యవసాయ శాఖ, మే 11 నుంచి 16 వరకు విద్యాశాఖ, మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడా శాఖ, మే 25 నుంచి 30 వరకు మహిళ సంక్షేమం, జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్ వరకు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.మార్చి 7 నుండి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి స్కూల్స్, బస్టాండ్, ప్రభుత్వ పాఠశాలల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామం, పట్టణాల్లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేసుకోవాలని, హోటల్స్, ఫంక్షన్ హాల్స్ వద్ద అధికంగా చెత్త ఏర్పడుతుందని, అక్కడ వాటిని డిస్పోజ్ చేసేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 14న వీధి కుక్కల బెడద తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్, కౌన్సిలర్ లకు మార్చి 12న అవగాహన నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. వైద్య శాఖ పరిధిలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల పై వీధి వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో న్యూట్రిషన్ పై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఏప్రిల్ 7న వరల్డ్ హెల్త్ డే రోజు వైద్య శాఖలో బాగా పనిచేసే వైద్యులు, సిబ్బందికి అవార్డుల ప్రదానం ఉంటుందన్నారు. ఎయిడ్స్ హెచ్.ఐ.వి. నివారణ చర్యలు, మాతృ శిశు సంరక్షణ, హోమియోపతి, ఆయుష్, నకిలీ మందుల నివారణ దిశగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం ద్వారా పోలీస్, రవాణా శాఖ అధికారుల ద్వారా రోడ్ సేఫ్టీ పై వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. గత 3 సంవత్సరాల డేటా పరిశీలించి జిల్లాలో 50 శాతంకు పైగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు అక్కడ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు 99 రోజుల కార్యాచరణలో భాగంగా పూర్తి చేసీ గృహప్రవేశం చేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు ఉంటుందని, ఇందులో అనాథ పిల్లలకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ, సైబర్ నేరాలు, గ్యాంబ్లింగ్, లోన్ యాప్ వేధింపులపై దృష్టి సారిస్తామని, బాల కార్మికుల నిర్మూలన, పిల్లలకు అవసరమైన వైద్య చికిత్స, పిల్లల దత్తత సక్రమంగా జరిగేలా అవగాహన ఉంటుందని అన్నారు.వ్యవసాయ శాఖ పరిధిలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రచారం చేయడం, యూరియా యాప్ బుకింగ్ పై అవగాహన కల్పన ఉంటుందన్నారు. విద్యా శాఖ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు శుభ్రంగా ఉండేందుకు పాత సామాగ్రి, పాత కంప్యూటర్ ల తొలగింపు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పర్యావరణ ప్రాధాన్యత సందర్భంగా పార్కుల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పచ్చదనం పెంపు చర్యలు, ప్లాస్టిక్ నియంత్రణకు మెగా డ్రైవ్ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు.

..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక అధికారులను ప్రతి మండలానికి నియమించినట్లు తెలిపారు. 30 రోజుల కంటే ఎక్కువ పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారం, రైతు నేస్తం ద్వారా శాస్త్రవేత్తలతో నేరుగా రైతులు సంప్రదించి ఆధునిక సాగు పద్ధతులు నేర్చుకోవడం, యూరియా బుకింగ్ యాప్ లో సమస్యల తొలగింపు వంటి అంశాల లపై దృష్టి సారించామని పేర్కొన్నారు...ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ పాలక వర్గాలను భాగస్వామ్యం చేస్తూ 99 రోజుల కార్యాచరణ అమలు చేయాలన్నారు. గ్రామాలలో ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆధునిక సాగు పద్ధతులు, క్లస్టర్ వారిగా వివిధ పంటల సాగు, పంట మార్పిడి వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నీటి సరఫరాతో కూడిన టాయిలెట్స్ నిర్మించాలన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబ శివరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఇంటి క్రింద 20 వేలు మంజూరు చేసిన లబ్దిదారులకు నేడు ఇందిరమ్మ ఇండ్లు తిరస్కరిస్తున్నారని తెలిపారు. అర్హులకు రద్దు చేసిన ఇండ్లు కేటాయించాలని, జిల్లాలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే సమయంలో అర్హులు అధికంగా ఉన్న పక్షంలో లాటరీ పద్ధతి అనుసరించా లని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థి దశ నుంచి క్రీడలు భాగస్వామ్యం చేయాలని, పాఠశాల కరికులంలో క్రీడలు ఒక పార్ట్ గా మారాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్మించే డ్రైయిన్స్ అలైన్మెంట్ సరిగ్గా లేకపోవడం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయని, దీనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

..అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, భద్రాచలం ఐటిడిఎ పీవో బి. రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా శ్రీరామనవమి ఏర్పాట్లు

ఏర్పాట్లుగా సాగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వామి వరకు కల్యాణ సమయంలో ముత్యాల తలంబ్రాలు సమర్పించడానికి మరల భద్రాచలం వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఈ తరుణంలో రామయ్య వనవాస కాండను ప్రతిబింబించే విధంగా రూపొందించిన బాపు బొమ్మలకు రంగులు వేయడంతో బాపు బొమ్మలు పునర్జీవం పోసుకున్నాయి. అదేవిధంగా భక్తులందరూ భద్రాచలం వచ్చే ప్రయాణ మార్గాల ప్రారంభం వద్ద ఆకట్టుకునే విధంగా స్వాగత ద్వారాలు సిద్ధమవుతున్నాయి.

**ఈనెల 7వ తేదీ నుంచి సెక్టార్ టికెట్ల ఆన్లైన్ సేవలు**

బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఈనెల 27వ తేదీన జరగనున్న శ్రీసీతారాములవారి తిరుకల్యాణం మహోత్సవం, 28వ తేదీన జరగనున్న పట్టాభిషేకం ఉత్సవం లో పాల్గొనేందుకు భక్తుల కొరకు ఆన్లైన్లో సెక్టర్ టికెట్లను విక్రయించేందుకు అధికారులు శుక్రవారం సేవలను అందుబాటులోకి తీసుకొని వచ్చారు. ఇందుకు గాను సెక్టార్లవారీగా రుసుమును కేటాయించారు. 7500 ( ఉభయ దాతలు),2500,2000,1000,300,150 రూపాయల వారీగా సెక్టార్ టికెట్లను విభజించారు. అదేవిధంగా నేర్వ సెక్టార్ టిక్కెట్లను కొనుగోలు చేసేందుకు ఆలయం వద్ద గల మెయిన్ టికెట్ కౌంటర్ వద్ద, తానీషా కల్యాణ మండపం( సిఆర్ఓ కార్యాలయం) నందు, బ్రిడ్జి పాయింట్, సబ్ కలెక్టర్ కార్యాలయం నందు టికెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. ఆన్లైన్లో కొనుగోలు చేసేందుకు హెచ్ టీ టీ ఎస్ :// భద్రాద్రి టెంపుల్. తెలంగాణ. జిఓవి అని వెబ్సైట్ నందు ఈ నెల 7వ తేదీ నుంచి బుకింగ్ చేసుకునేందుకు సదుపాయం కల్పించినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. ఆన్లైన్ నందు సెక్టార్ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు ఈనెల 20 తేది ఉదయం 11 గంటల నుంచి 20వ తేది ఉదయం 6 గంటల వరకు దేవస్థానం తానిషా కళ్యాణ మండపం ( సిఆర్ఓ కార్యాలయం) నందు వారు ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపి ఒరిజినల్ టికెట్లు పొందవచ్చునని తెలియజేశారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## మొదటి పేజీ తరువాయి..

పైగా శ్రమించి రామ్మూర్తిని బయటికి తీసి 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే అతను పరిస్థితి విషమించినట్లు తెలిపారు అదేవిధంగా చత్తీస్గఢ్ నుండి వస్తున్న లారీ డ్రైవర్ రాజారాం యాదవ్ ప్రమాదంలో రెండు కాళ్లు విరగగా తీవ్ర రక్త స్రావం కావడంతో అతన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు చికిత్స పొందుతూ రామ్మూర్తి మొదటగా మృతి చెందడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత రాజారాం యాదవ్ మృతి చెందినట్లు ఎస్సై శివరామకృష్ణ శుక్రవారం తెలిపారు మృతుల కుటుంబాల కు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ కు రామ్మూర్తి కుటుంబ సభ్యులు చేరుకొని సైడ్ డ్రైవర్ సెల్ వామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రామ్మూర్తి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు రామ్మూర్తికి భార్య ఉష ఇద్దరు 4 .3. సంవత్సరాల అమ్మాయిలు ఉన్నారు మృత్యుంజయుడు........ సెల్ వామ్గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రామ్మూర్తి లారీలో రెండో డ్రైవర్ గా ఉన్న సెల్ వామ్ మృత్యుంజయుడుగా బయటపడ్డాడు ప్రభాతవార్త ప్రమాద ఘటనపై సెల్ వాముతో మాట్లాడగా రామ్మూర్తి డ్రైవింగ్ చేస్తుండగా నేను నిద్ర పోయాను పెద్ద శబ్దం రావడంతో ఒక్కసారిగా లేచాను కళ్ళు తెరిచేలోపే జరగరాని ఘోరం జరిగిపోయింది కళ్ళముందే క్యాబిన్లో రామ్మూర్తి ఇరుక్కుపోయి ఆర్తనాదాలు చేస్తున్నారు భయంతో కిందకు దిగిపోయాను అదృష్టం నాకు ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ నా మిత్రుడు కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నా అంటూ కన్నీటి పర్యాంతమైనాడు

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

### ఇంటర్ పరీక్ష రాసి వస్తుండగా రోడ్డు ప్రమాదం

### ప్రభుత్వ హాస్పిటల్ కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు, రోధనలు

*నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త :*

ఇంటర్ పరీక్షలు వ్రాసి బైక్ లపై వస్తున్న విద్యార్థులు ప్రమాదవశాత్తు కారును డీకొట్టి, ఆ తర్వాత, రెండు బైక్ లు డీకొన్న ఘటన లో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి అనంతనగర్ గ్రామాల మధ్య గల మూలమలుపు వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. కోరట్లగూడెం గ్రామం కు చెందిన బచ్చలకూరి అభిరామ్, అమ్మగూడెం గ్రామానికి చెందిన వాసంశెట్టి ఉదయ్, ఆరెగూడెం గ్రామానికి చెందిన బోయిన ఉదయ్ లు నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష ను వ్రాసి బైక్ పై ఇంటికి బయలుదేరారు. అదే విధంగా సదాశివపురం గ్రామానికి చెందిన యండ్రాతి విశాల్, జె.జశ్వంత్, కొంగర గ్రామానికి చెందిన పొట్టా ఆకాష్ లు అనంతనగర్ గురుకుల పాఠశాల లోని ఇంటర్ పరీక్ష కేంద్రంలో పరీక్ష వ్రాసి బైక్ పై నేలకొండపల్లికి బయలుదేరారు. రెండు బైక్ లు మూలుమలపు వద్ద కు రాగానే నేలకొండపల్లి నుంచి కారు కూసుమంచి వైపు వెళ్తుంది. కారును డీకొట్టి తప్పించే క్రమంలో రెండు బైక్ లు డీకొన్నాయి. దీంతో బైక్ లపై ఉన్న విద్యార్థులు ఎగిరిపడ్డారు. తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు గాయపడిన విద్యార్థులను 108 అంబులెన్స్ వాహనంలో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో బచ్చలకూరి అభిరామ్ పరిస్థితి విషమంగా ఉంది. మిగతా ఐదుగురు కూడ కాళ్లు, చేతులకు, తలకు తీవ్ర గాయాలైయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు సృహాకోల్పోవటంతో



స్థానికులు పాకనాటి కన్నారెడ్డి, బచ్చలకూరి నాగరాజు తదితరులు సీపీఆర్ చేయటం, రక్తం కారకుండా గుడ్డలు చించి కట్టులు కట్టుటం. 108 వాహనం లోకి ఎక్కించి తదితర అత్యవసర పనులు దగ్గర ఉండి సేవలు అందించి మానవత్వంను చాటుకున్నారు.క్షతగాత్రులను నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఆయా పంచాయతీల సర్పంచులు పరామర్శించారు. పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలు, బంధువులు, స్నేహితులు, కాలేజీ సహచర విద్యార్థులు. స్థానికులు హస్పిటల్ కు రావటంతో హస్పిటల్ కిక్కిరిసింది. హాస్పిటల్ వాతావరణం అంతా ఆర్తనాధాలు, రోధనలతో మారుమోగింది.



## వ్యక్తిపై కత్తులతో మూకుమ్మడి దాడి

### లోక్యాతండాలో చోటుచేసుకున్న ఘటన

*కూసుమంచి, మార్చి 6 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని లోక్యాతండా గ్రామంలో ఓవ్యక్తిపై కత్తులు, కర్రలతో దాడి చేసి హత్యచేసేందుకు గాయపరిచిన ఘనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నాగరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. లోక్యాతంగా గ్రామానికి చెందిన వడిత్యా బుజ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన వడిత్యా హేమ్లాపై అదే గ్రామస్తులైన జర్పుల సాయిచరణ్, తేజావత్ నాగేంద్రబాబు, జరుపుల హరిదాస్, జరుపుల నాగమణి, జరుపుల మస్తాన్, జరుపుల విజయ, మూడు బుజ్జి కలిసి గుంపుగా ఏర్పడి కత్తులు, కర్రలు వంటి ఆయుధాలతో దాడి చేసి పొట్ట భాగంలో కత్తిపోటు గాయాలు చేశారు. గురువారం సాయంత్రం జరుపుల హరిదాస్ కుమార్తె, వడిత్యా బుజ్జి అక్క కొడుకు అయిన ఉపేందర్‌ను ప్రేమ వివాహం చేసుకున్నందుకు, ఆ వివాహానికి వడిత్యా బుజ్జి, హేమ్లా సహకరించారనే అనుమానంతో పై నిందితులు వారి ఇంటి వద్దకు వచ్చి దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనలో గాయపడిన వడిత్య హేమ్లాను గ్రామస్తులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు ఎస్సై తెలిపారు.



## చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష

*ఖమ్మం లీగల్*

ఖమ్మం రూరల్ మండలం గొల్లపాడు గ్రామానికి చెందిన మద్దిని నాగేశ్వరరావు 35 కి చెల్లని చెక్కు కేసులో నిందితునికి ఆరు నెలలు జైలు శిక్షతో పాటు పిర్యాదికి 7 లక్షల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాధికారి కాసర గడ్డ దీప శుక్రవారం తీర్పు చెప్పారు కేసు వివరాలు ఖమ్మం రూరల్ మండలం కొండాపూర్ కొండాపురం గ్రామానికి చెందిన మొర్రిశెట్టి జనార్థన్ రావు ఫిర్యాది వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం 5 జూన్ 2017 నాడు 5 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు ఫిర్యాదుకి ప్రాంసరి నోటు వ్రాయించి ఇచ్చినాడు తరువాత ఫిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 7 సెప్టెంబర్ 2018నాడు 5 లక్షల రూపాయలకు చెక్కు నిందితుడు ఫిర్యాదికి జారీ చేయగా అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదు లేనందున తిరస్కరణకు గురి అయినది తరువాత ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేయగా కేసులోని సాక్షలను విచారించిన న్యాయాదికారి నెరం బుజువు కావడంతో పై విదంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు

## జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు మృతి...

*చంద్రుగొండ , మార్చి 6 (ప్రభాతవార్త) :*

ఎస్సై శివరామకృష్ణ చంద్రుగొండ మండలంలో గురువారం రాత్రి 8 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ ఇద్దరు డ్రైవర్లు మృతి చెందినట్లు ఎస్సై శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు మృతులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు పోలీసులు, మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం రాత్రి కేరళల నుండి బయలుదేరి టి ఎన్ 29 ఏ బి 7588 నెంబర్ గల లారీ ప్లే వుడ్ లోడుతో చత్తీస్గడ్ బయలుదేరింది గురువారం రాత్రి చంద్రు కొండ చేరుకున్నది అదే సమయానికి చత్తీస్గఢ్ నుండి తిరువూరు కు పశువుల దాన లోడుతో వస్తున్న సిజి 04వి బీ 5300గల లారీ చంద్రుగొండ బీ శి బంక్ సమీప మూలమలుపు వద్ద కురాగానే రెండు లారీలు ప్రమాదవశాత్తు ఎదురెదురుగా ఢీకొనగా కేరళ లారీ డ్రైవర్ రమమూర్తి 43 సంవత్సరాలు లారీ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో స్థానిక ఎస్సై తన సిబ్బందితోపాటు మరి కొందరి సహాయంతో గంటకు పైగా శ్రమించి రామ్మూర్తిని బయటికి తీసి 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే అతను పరిస్థితి విషమించినట్లు తెలిపారు అదేవిధంగా చత్తీస్గఢ్ నుండి వస్తున్న లారీ డ్రైవర్ రాజారాం యాదవ్ ప్రమాదంలో రెండు కాళ్లు విరగగా తీవ్ర రక్త స్రావం కావడంతో అతన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు చికిత్స పొందుతూ రామ్మూర్తి మొదటగా మృతి చెందడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత రాజారాం యాదవ్ మృతి చెందినట్లు ఎస్సై శివరామకృష్ణ శుక్రవారం తెలిపారు మృతుల కుటుంబాల కు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ కు రామ్మూర్తి కుటుంబ సభ్యులు చేరుకొని సైడ్ డ్రైవర్ సెల్ వామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రామ్మూర్తి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు రామ్మూర్తికి భార్య ఉష ఇద్దరు 4 .3. సంవత్సరాల అమ్మాయిలు ఉన్నారు మృత్యుంజయుడు........ సెల్ వామ్‌గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రామ్మూర్తి లారీలో రెండో డ్రైవర్ గా ఉన్న సెల్ వామ్ మృత్యుంజయుడుగా బయటపడ్డాడు ప్రభాతవార్త ప్రమాద ఘటనపై సెల్ వాముతో మాట్లాడగా రామ్మూర్తి డ్రైవింగ్ చేస్తుండగా నేను నిద్ర పోయాను పెద్ద శబ్దం రావడంతో ఒక్కసారిగా లేచాను కళ్ళు తెరిచేలోపే జరగరాని ఘోరం జరిగిపోయింది కళ్ళముందే క్యాబిన్లో రామ్మూర్తి ఇరుక్కుపోయి ఆర్తనాదాలు చేస్తున్నారు భయంతో కిందకు దిగిపోయాను అదృష్టం నాకు ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ నా మిత్రుడు కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నా అంటూ కన్నీటి పర్యాంతమైనాడు






## భార్యపై నిప్పంటించి పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న భర్త.

*తిరుమలాయపాలెం,మార్చి06 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గురువారం అర్థరాత్రి!!!తోటమళ్ళ నాగభూషణం (65) అను వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ బ్రతుకుమీద విరక్తితో పురుగుమందు తాగి చనిపోవడానికి 3 సార్లు ప్రయత్నించగా తన భార్య జయమ్మ అడ్డుపడి ఆపడం జరిగింది. కిడ్నీ సమస్య ఎక్కువ అవడంతో, బాధ తట్టుకోలేక చనిపోవడానికి అడ్డుపడుతున్న తన భార్యను ముందు చంపేసి తర్వాత తాను చనిపోవాలనే ఉద్దేశ్యంతో!!!అర్థరాత్రి!!!ఇంట్లో పడుకున్న తన భార్యపై పెట్రోల్ పోసి న్నిప్పట్నిచ్చాడు. ఆ తర్వాత తాను ముందు గానే కొని పెట్టుకున్న పురుగుల మందు త్రాగాడు . ఇద్దరిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా నాగభూషణం సుమారు 04:00 గం“ ప్రాంతంలో చనిపోయినాడు. జయమ్మ ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతుందని నాగభూషణం కొడుకు తోటమళ్ళ వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తోటమళ్ళ నాగభూషణం పై కేసు నమోదుచేసిన తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జయమ్మ పరిస్థితిని పరిశీలించి, చనిపోయిన నాగభూషణంకు పోస్ట్ మార్టం చేయించి వారి కొడుకైనా వెంకటేశ్వర్లు కు అప్పగించడం జరిగిందని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.



## బచ్చోడు గ్రామంలో దారుణం గొడ్డలితో పశువుల కాపరులపై దాడి.

### దాడిలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు, ఒక మేక దుర్మరణం.

*తిరుమలాయపాలెం, మార్చి 06(ప్రభాత వార్త)*

సమాజంలో రోజు రోజుకు మానవత్వం మంటకలిసి పోతుంది. కనీసం సమాజంలో తిరుగుతూ మనుషులం అనే కోణంలో ఆలోచించకుండా ఎదుటి వ్యక్తులపై విచక్షణారహితంగా మారణాయుధాలతో దాడులు రోజుకు రోజు తీవ్రమైతున్నాయి. తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో ఒక వ్యక్తిని కత్తితో దాడి ఘటన మరొక ముందే బచ్చోడు గ్రామంలో అలాంటి ఘటన చోటు చేసుకోవటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతుంది. వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కుమ్మరి కుంట్ల వెంకన్న(సాకలి వెంకన్న) తన మిరప తోటలో మేకలు మేసాయని నేపంతో ఇద్దరు పశువుల కాపరీలు పల్లె గురవయ్య, (65) సోమనబోయిన మల్సూర్(66) లపై విచక్షణ రహితంగా గొడ్డలితో దాడి చేశాడు. ఈ ఘటనలో నిండు గర్భిణిగా ఉన్న ఒక మేక అక్కడికక్కడే మరణించగా పశువుల కాపరీలు ఇద్దరికీ తీవ్ర గాయాలతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తన బృందంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో దాడికి పాల్పడిన వెంకన్న అక్కడి నుండి పరారు కాగా పూర్తి వివరాలు సేకరించి విచారణ చేస్తున్నట్టు ఎస్సై జగదీష్ తెలిపారు. నిందితుడుపై పట్టించిన శిక్షలతో కేసు కూడా నమోదు చేస్తామని వారు పేర్కొన్నారు.)

**అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలి: గ్రామస్థులు డిమాండ్.**

ఎటువంటి ఆధారం లేకపోయినా మేకల కాపరినే వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్న వారిపై అత్యంత దుర్మార్గంగా గొడ్డలితో దాడి చేసి వారిని గాయపరచదాన్ని గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు. బొడ్డలితో దాడి చేసి నిండు గర్భిణిగా ఉన్న ఒక మేకను చంపడమే కాకుండా, అత్యంత దౌర్జన్య మరొక మేకని లాక్కొని వారిపై ఇష్టానుసారంగా దాడి చేసిన వెంకన్న పై వెంటనే కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు. గతంలో కూడా మరి కొందరితో అతను ఇలాగే దురుసుగా ప్రవర్తించాడని మరికొందరి పశువుల కాపరి నుండి వినికిడి. ఇలాంటి వ్యక్తులకు తగిన శిక్ష పడితేనే మరొకసారి ఇతరులపై దాడి చేయకుండా ఉంటారని స్థానికులు పేర్కొంటున్నారు.





# చర్ల నుంచి జిల్లా స్థాయి బాలమేళాకు విద్యార్థుల ఎంపిక



చర్ల ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల చర్లనందు ఘనంగా నిర్వహించిన చర్ల మండలం బాలమేళా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ ప్రారంభించారు. విద్యార్థులకు గుణవాత్మక విద్యను అందించుటకు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు చక్కగా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి కాంప్లెక్స్ స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు 1 నుండి 5 తరగతి వరకు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో తెలుగు ఆంగ్లము గణితం నుండి ఐదుగురు విద్యార్థులు చొప్పున మరియు కథలు చెప్పడంలో తరగతికి ఒకరు చొప్పున ఒకటి నుండి తొమ్మిది తరగతులకు 9 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. మండలంలోని అన్ని కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు బిసమ్మ మంజుల, హరి ప్రసాద్ పాల్గొని విజేతలకు మేమంటోలు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా సిహెచ్ వేణుగోపాల్ , పి.పద్మావతి, డి. దేవమణి, డి. దారయ్య, ఏం రవి బాబు, జి వెంకటకృష్ణ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు సిఆర్పిలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఎమ్మెల్యే పాయంపై అవాకులు చవాకులు పేలితే సహించం: బర్ల నాగమణి




**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లపై అవాకులు చవాకులు పేలితే మహిళా కాంగ్రెస్ తరఫున తీవ్రంగా ప్రతిస్పందిస్తామని పినపాక నియోజకవర్గం బిబ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి హెచ్చరించారు. భద్రాద్రి పరిరక్షణ సమితి కన్వీనర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లపై చేసిన విమర్శలను ఆమె ఖండించారు. ఎవరికి లాభం చేకూర్చేందుకు ఈ విధంగా విమర్శలు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు తెచ్చిన నాయకుడు పాయం వెంకటేశ్వర్లు అని, ఆయనపై విమర్శించే స్థాయి ఎవరికీ లేదని అన్నారు. ఇకపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లపై నిరాధార ఆరోపణలు చేస్తే మహిళా కాంగ్రెస్ తరఫున గట్టి సమాధానం ఇస్తామని బర్ల నాగమణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు సుగుణ, కైపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

## - దుమ్ముగూడెం జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** వచ్చే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి పరీక్షలకు సన్నద్ధం కావాలని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరి విద్యార్థులకు పిలుపునిచ్చారు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభ శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని విడనాడాలని పరీక్షల సమయంలో క్వశ్చన్ పేపర్ పూర్తిగా చదివి ముందుగా తమకు వచ్చిన జవాబులు వ్రాయాలని ఆమె విద్యార్థులకు తెలిపారు పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని ఎంతోమంది ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నారని విద్యార్థులకు తెలిపారు ఇటీవల సీఎం కప్పు క్రీడల్లో దుమ్ముగూడెం పాఠశాల నుండి ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ చిన్నక్క ఉపసర్పంచ్ సతీష్ గ్రామ పెద్దలు కొత్తూరు సీతారామారావు కర్రీ రవీంద్ర కుమార్ షేక్ హుస్సేన్ అహ్మద్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రమణమ్మ పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "ప్రజా





పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మరియు స్థానిక తాహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు సమక్షంలో ఘనంగా ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. శుక్రవారం డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భద్రాచలం తాహసిల్దారు హాజరై కళాశాల ఆవరణంలో పచ్చదనం పరిశుభ్రతప్రతిజ్ఞ"కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ తో కలిసి ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన ఈ పది రోజుల కార్యచరణ వల్ల పెండింగ్ ఫైల్స్, పారిశుద్ధం, అసంపూర్ణ నిర్మాణ సంబంధ కార్యక్రమాలు, మరమ్మత్తులు వంటి వివిధ కార్యక్రమాలను పూర్తి చేయటానికి ఇది చక్కని వేదిక అని అన్నారు. అనంతరం విద్యార్థులు, బోధన మరియు బోధ నేతర సిబ్బంది కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధన,బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ

## - ఐటిడిఏ పిఓ బి. రాహుల్



**భద్రాచలం ప్రభాతవార్త :** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం మరియు ఎన్ఐఎం ఎస్ఎంఈ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల పరిధిలోని గిరిజన ప్రాంత నిరుద్యోగ యువత మరియు రైతులకు తేనెటీగల పెంపకం కోర్సులో 5 రోజులపాటు ఉచిత శిక్షణను కల్పించుటకు దరఖాస్తులు స్వీకరించబడునని ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. తేనెటీగల పెంపకం కోర్సునకు కావలసిన విద్యార్హత హనీ హంటర్స్, ఆసక్తి గల యువతి, ఆసక్తిగల రైతులు, 18 నుండి40 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, స్త్రీ, పురుషులకు భద్రాచలం వైటీసీలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత మరియు రైతులు విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల దృవీకరణ జిరాక్స్ పత్రాలతో ఈ నెల 12న ఉదయం 09.00 గం.లకు ఐటిడిఎ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు (గిరిజన భవనం వెనకాల) కౌన్సెలింగ్ కి హాజరు కావలసిందిగా ఆయన కోరారు.




# కారణజన్ముడు సంత్ శ్రీ సేవాలాల్

## - భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం

## - గిరిజన భవన్ లో ఘనంగా మహారాజ్ సేవాలాల్ జన్మదిన వేడుకలు

## - హాజరైన న్యాయమూర్తి శివ ఐటీడీఏ పిఓ బి. రాహుల్

**భద్రాచలం ప్రభాతవార్త :** ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు, బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడలో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటుచేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్ బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయపరకారం ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంతసేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని, తల్లిదండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షి ంచడం ద్వారా మానవజన్మ సార్ధకత చేకూర్చుకోవాలని సూచించేవారని, ఒక సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు, భారతదేశంలో 10 కోట్ల కు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ, గురునానక్ ,గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలల్ మహా రాజ్ అని, మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాలకు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారు. బ్రిటిష్ కాలంలో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన మహనీయుడనీ, సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు , సంఘసంస్కర్త, ఆయనను బంజారా లు తమ ఇష్ట దైవంగా పూజిస్తారని, ఆయన ఫిబ్రవరి 15, 1739న అనంతపురం జిల్లాలోని గుత్తి సమీపంలోని సేవాగడ్(రామచంద్రపురం) లో జన్మించారని, అహింస, శాంతి మరియు మానవత్వాన్ని ఆయన బోధించేవారని, ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని మరియు మహిళలను గౌరవించాలని ఆయన ప్రజలకు హితబోధ చేసేవాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పి వి టి జి అధికారి ధన్య, బంజారా సంఘం నాయకులు బన్సీలాల్, కృష్ణ, గోవింద్, భూక్య సాయి కౌశిక్, మోహన్లాల్, నాగులు, బిక్ష, సైదులు, శీతల నాయక్, రాందాస్, మోహన్ నాయక్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.



# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## - పలువురికి గాయాలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరవరం పైడిగూడెం గ్రామాల మధ్య శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని పలువురికి గాయాలయ్యాయి గౌరవరం పైడిగూడెం గ్రామాల మధ్య మూలమలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి చత్తీస్గడ్ వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనం పైడిగూడెం గ్రామం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది రెండు ద్విచక్ర వాహనాలు త్రిబుల్ రైడింగ్ తో ఢీకొట్టాయి దీంతో ఆ ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురికి దుమ్ముగూడెం మండలం నుండి పైడిగూడెం వైపుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న




ముగ్గురికి గాయాలయ్యాయి క్షతగాత్రులను 108 సిబ్బంది వెంకట్ పైలెట్ లు ప్రాథమిక చికిత్సలు చేసి 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

# ఖమ్మంలో అధునాతన ప్రెస్ క్లబ్ నిర్మించుకుందాం: మంత్రి పొంగులేటి

- డబ్ల్యూజేఐ వినతికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూల స్పందన
- నియోజక వర్గ కేంద్రాల్లో ఇందిరమ్మ మోడల్ హౌస్‌లను ప్రెస్ క్లబ్బులకు ఇవ్వాలని డబ్ల్యూజేఐ సూచన
- ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో డబ్ల్యూజేఐ ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి
- అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి కొన్ని నిబంధనలను మార్చాలని విన్నపం

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా కేంద్రంలో అధునాతన ప్రెస్ క్లబ్ నిర్మించుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం ఖమ్మంలోని తన నివాసంలో మంత్రి పొంగులేటిని కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు, జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మరియు నియోజక వర్గ కేంద్రాల్లో అధునాతన ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని, ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో డబ్ల్యూజేఐ ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని, అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన కొన్ని నిబంధనలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మంలో అధునాతన ఖప్రెస్ క్లబ్ఖ నిర్మించుకుందామన్నారు. అంతకు ముందు, ఇప్పుడున్న ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల అవసరాలకు ఏ మాత్రం సరి పోవడం లేదని, అక్కడ కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదని, ఎక్కువ మంది కూర్చోవడానికి ఇబ్బందిగా వుందని డబ్ల్యూజేఐ ప్రతినిధులు మంత్రి దృష్టికి తెచ్చారు. కొత్త ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించి, అధునాతన భవనం నిర్మించాలని కోరారు. అలాగే, అన్ని నియోజక వర్గ కేంద్రాల్లోనూ స్థలాలను కేటాయించి, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలను చేపట్టాలని, వీటి నిర్మాణాలు పూర్తి అయ్యే వరకూ తాత్కాలికంగా నియోజక వర్గాల్లో నిరుపయోగంగా వున్న వున్న ప్రభుత్వ భవనాలను కేటాయించాలని కోరారు. అవకాశం వున్న చోట ఇందిరమ్మ మోడల్ హౌసులను ప్రెస్ క్లబ్బుల నిర్వహణకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



### - ఖమ్మం జిల్లా ఖఅక్రిడేషన్ కమిటీఖలో ప్రాతినిధ్యం కల్పించండి

వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియ్యా ప్రతినిధులకు ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిట్ఠీలో స్థానం కల్పించాలని మంత్రి పొంగులేటిని యూనియన్ ప్రతినిధులు కోరారు. ఇది 2017లో ట్రేడ్ యూనియన్ యాక్టు క్రింద నమోదు చేయబడిన సంస్థని, భారతీయ మజ్దూర్ సంఘ్ఠకు అనుబంధంగా పని చేస్తుందని చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈ సంఘానికి అక్రిడేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం దొరక లేదని తెలిపారు. తమ యూనియన్ ప్రతినిధులకు కూడా ఖమ్మం జిల్లా ఖఅక్రిడేషన్ కమిటీఖలో స్థానం కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి డబ్ల్యూజేఠ ప్రతినిధులకు కూడా ఖఅక్రిడేషన్ కమిటీఖలో స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

### - అక్రిడేషన్ కార్డుల జారీలో ఇబ్బందికరమైన నిబంధనలను మార్చండి

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025ఠలో కొన్ని అంశాలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డుల్ఠు పొందడంలో ఇబ్బందిగా మారాయని డబ్ల్యూజేఠ ప్రతినిధులు మంత్రి పొంగులేటి దృష్టికి తెచ్చారు. ఈ సారి 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు (చిన్న పత్రికలు) అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారని, ఫోటో గ్రాఫర్ కు కూడా లేదని తెలిపారు. అలాగే, 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం జిల్లా కేంద్రంలో ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్, ఒక మండల జర్నలిస్ట్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని, ఒక వేళ జిల్లా కేంద్రంలో పత్రికను ముద్రిస్తే, ఒక కార్డు ఆధనంగా ఇస్తున్నారని వివరించారు. ఇవి ఆయా పత్రికల్లో పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరిపోనందున, ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు అక్రిడేషన్ కార్డుల్ఠు ఇవ్వాలని, పని చేస్తున్న డెస్క్, వెబ్ సైట్, ఫ్రీలాన్స్, కేబుల్ టీవీ జర్నలిస్టులందరికీ కార్డులు మంజూరు చేయాలని డబ్ల్యూజేఠ ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీటి సౌకర్యాలపై దృష్టి సారించాలి

- జిల్లా అధికారులకు ఎమ్మెల్సీ తాతా మధు విజ్ఞప్తి
- కేవలం పథకాలే కాదు.. రైతులకు అవగాహన ముఖ్యం..

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం సమీకృతి జిల్లా అధికారుల సముదాయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఖ99 రోజుల కార్యాచరణ ప్రణాళికఖ సమావేశం లో ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన వివిధ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై పలు కీలక సూచనలు చేస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు, గ్రామ పంచాయతీల నుండి మున్సిపాలిటీల వరకు ఉన్న ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలగకుండా, అధికారులందరూ వారితో సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులను కోరారు. కేవలం ప్రభుత్వ పథకాల చర్చకే పరిమితం కాకుండా, రైతు వేదికల ద్వారా రైతులకు ఆధునిక సాంకేతికత, ఎరువులు, పురుగుల మందుల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు విచ్చలవిడిగా ఎరువులు వాడకుండా భూసార పరీక్షలు చేయించుకునేలా ఏఈఓలు, ఏఓలు బాధ్యత తీసుకోవాలని, రైతు వేదికల్లో దీనిపై విధిగా చర్చ జరగాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటలైజేషన్ కన్నా ముందు కనీస సౌకర్యాలైన టాయిలెట్లు, తాగునీటి వసతిపై దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా యుక్త వయస్సులో ఉన్న బాలికలు



పాఠశాలల్లో టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే డిజిటలైజేషన్ కోసం అవసరమైన ఫండింగ్‌పై స్పష్టత ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో గర్భిణీలు, బాలింతలకు అందించిన ఖన్యూట్రిషన్ కిట్ఖ పంపిణీ ప్రస్తుతం నిలిచిపోయిందని, దీనివల్ల పేద మహిళలు ఇబ్బంది పడుతున్నారని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళల ప్రయోజనార్థం ఈ కిట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చాలని సూచించారు. కేవలం చెట్లు నాటడమే కాకుండా, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు, తద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో కోతులు, వీధి కుక్కల బెడదను అరికట్టాలని అధికారులను కోరారు. హోటళ్లు, ఫుడ్ సెంటర్లలో ఆహార తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. చివరగా, ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కేవలం రొటీన్ కార్యక్రమంలా కాకుండా, ఆశించిన మార్పు రావాలంటే ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని" ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మంత్రి,పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ, మత్స్యశాఖ ,క్రీడా మంత్రి వాకటి శ్రీహరి, రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యలమంచి సీతారామయ్య ట్రస్ట్ సేవలు అభినందనీయం

## - అగ్ని బాధిత కుటుంబానికి దుమ్ముగూడెం సిఐ చేతుల మీదుగా నిత్యవసర సరుకుల పంపిణీ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ద్వారా



అందిస్తున్న సేవలు అభినందనీయమని దుమ్ముగూడెం సిఐ టి వెంకటప్పయ్య అన్నారు దుమ్ముగూడెం మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో మహదేవపురం గ్రామానికి చెందిన పూసం పొట్టయ్య అనే వ్యక్తికి చెందిన పూరిల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది ఈ సందర్భంగా వైఎస్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య చేతులమీదుగా నిత్యవసర సరుకులు దుస్తులు వంట సామాగ్రి పంపిణీ చేశారు ఇల్లు కాలిపోయిన వారి పరిస్థితి చూసి చలించిన సీఐ వెంకటప్పయ్య ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా సిఐ వెంకటప్పయ్య మాట్లాడుతూ ఎండాకాలం జాగ్రత్తగా ఉండాలని లేనియెడల ఇలాంటి ప్రమాదాలు జరిగి సర్వం కోల్పోయే పరిస్థితి వస్తుందని అన్నారు ఇల్లు అంటుకోగానే పక్కింటికి వ్యాపించకుండా నీళ్లతో తడుపుతూ సహకరించిన గ్రామస్తుల్ని అభినందించారు వైయస్ ట్రస్ట్ పేరుతో బాధిత కుటుంబాలకు సహాయం చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి శ్రీనుబాబును అభినందించారు భవిష్యత్తులో ఈ కార్యక్రమాలు ఇంకా కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, సరియం కోటేశ్వరావు స్థానిక సర్పంచ్ లింగరాజు గుడ్ల రాంబాబు స్థానిక పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు కాక కృష్ణ, ఉప సర్పంచ్ వరాలదేవి కొరసా నాగరాజు మడివి వీరభద్రం మడివి ధర్మయ్య మడివి అర్జయ్య రామకృష్ణ వెంకటేష్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డైరీ ఫార్ములా సందర్శించిన నీతి అయోగ్ బృందం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీ ్మపురం గ్రామంలో గేదెల డైరీ ఫామ్ ను శుక్రవారం కేంద్ర నీతి అయోగ్ కన్సల్టెంట్ , ఉమాంగ్ కటోచ్. అసిస్టెంట్ కన్సల్టెంట్ నవనీత్ బృందం సందర్శించారు.డైరీ ఫామ్ లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. రైతులతో పశువుల పెంపకంలో పాటిస్తున్న ప్రమాణాలు వాటికి అందుతున్న వ్యాధినివారణ టీకాల కార్యక్రమం గురించి, క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. బ్రెడబుల్ పాపులేషన్ అభివృద్ధి కొరకు కృత్రిమ గర్భాధరణ చేయు విధానము రైతులకు సర్వీసు చేసే విధానము గురించి డాక్టర్ రాజేంద్ర అడిగిన ప్రశ్నలకు అన్ని విషయాలు వివరంగా చెబుతూ ఇప్పుడు కృత్రిమ గర్భాధరణలో ఆడ దూడల వాడుతున్నామని వివరించారు .ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది,గణేష్ టి. గోవిందరెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

# ఈనెల 8న మహిళలకు ఆటల పోటీలు

## - మణుగూరు ఏరియా డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్

**మణుగూరు ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీన ఆదివారం రోజున ఉదయం 10.00 గంటలకు మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సింగరేణి కుటుంబాల మహిళలకు, యువతులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించనున్నట్లు ఏరియాడిజిఎం(పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్. రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సింగరేణి కుటుంబాల మహిళలు, యువతులు ఈ కార్యక్రమములలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రగతి ప్రణాళికను విజయవంతం చేసేందుకు పాటుపడాలి

**- అంతా సమన్వయంతో ముందుకు సాగాలి**

**- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, మార్చి 6 ప్రభాతవార్త:** ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని, ఇందుకోసం అంతా సన్వయంతో మందుకు సాగాలని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యాతిధిగా హాజరైన ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రగతిప్రణాళి లక్ష్యాలు సాధించేందుకు కార్పోరేషన్ వ్యాప్తంగా కృషి చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ ఆధారంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో కార్పొరేటర్లు వారి వారి ప్రాంతాల్లో చేపట్టాల్సి కార్యక్రమాలను ప్రణాళికా బద్దంగా పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యానికి ప్రధాన్యత ఇవ్వాలని, ఇందులో ప్రజలను కూడా భాగ స్వాములను చేయాలన్నారు. విద్యా, వైద్య శాఖల కార్యక్రమాల నిర్వహణకు ఆయా అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు. రైతుల సమస్యల పరిష్కారానికి పెద్దపీఠ వేయాలని, వ్యవసాయానికి కావాల్సిన యూరియా ఎరువులు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అనేక మంచికార్యక్రమాలు చేశామని, దానిని కూడా ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి పాటుపడుతూ వారిలో ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలని కూనంనేని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యచరణను విజయంవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడు గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కమీషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వికె కోల్ మైన్ బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులుతోనే తియ్యాలి

**- గుర్తింపు సంఘం ఎఐటియుసి డిమాండ్**



**కొత్తగూడెం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త:** కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ మల్లికార్జున్ రావు, కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ సారథ్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ను కలిసి జీకే ఓ సి నుండి జెవిఆర్ఓసికి డిప్యూటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి వీకే సీఎం లో నియమించాలని అన్నారు. కోల్ క్రషర్స్, బొగ్గు రవాణా అన్నీ కూడా సింగరేణి సిబ్బందితోనే నడిపించాలని, వి కే సి ఎం కు సరైన సిబ్బంది, ఇన్ఫ్రాస్ట్రక్షన్స్ ని సమకూర్చాలని డిమాండ్ చేస్తూ జనరల్ మేనేజర్ షాలెం రాజు కు కొత్తగూడెం ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు మెమోరాండం అందించారు. కొత్తగూడెం ఏరియాలోని గౌతంఖని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ మూసివేసిన తరువాత కొత్తగూడెం ఏరియా నుండి వివిధ ఏరియాలకు అలాగే సత్తుపల్లి ఏరియాకు డిప్యూటేషన్ మీద పంపినటువంటి కార్మికులందరినీ కూడా తిరిగి వెంటనే వీ కే సీ ఎం లో నియమించాలని కోరారు. వికే సి ఎం ప్రైవేటీకరణ చేసినట్లయితే కొత్తగూడెం లో కార్మికుల సంఖ్య తగ్గిపోతే కొత్తగూడెం ఏరియా లో ప్రజానీకం మరియు వ్యాపారవర్గం కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా మనుగడ లేకుండా పోతుంది ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టిపరిస్థితిలో డిప్యుటేషన్ మీద వెళ్ళిన కార్మికులను తిరిగి వికేసిఎంలో నియమించి కొత్తగూడెం ఏరియా ను కాపాడాలని ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, వికే సి ఎం పిట్ సెక్రటరీ ఎంఆర్కె ప్రసాద్, ఏరియా స్టోర్స్ పిట్ సెక్రెటరీ కమల్, వర్క్ షాప్ పిట్ సెక్రటరీ మధు కృష్ణ, రాజేశ్వరరావు, సాంబమూర్తి, బండారి మల్లయ్య, రమణ, సురేష్, రవి పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

**– తీర్పు వెల్లడించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, మార్చి 6 ప్రభాతవార్త:** భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... చుంచుపల్లి మండలం విద్యానగర్ కు చెందిన లాకవత్ సైదులు తన పెద్ద కూతురైన స్నేహా ను క్రితము ఖమ్మం జిల్లా, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామం కట్టుకుంట తండా నివాసి అయిన భూక్య శ్రీధర్ కు ఇచ్చి 2021 జులై 30 న వివాహం జరిపించినారని వారం రోజుల వరకు బాగానే ఉన్నారని భర్త అత్త మామ వేధింపులు భరించలేక ఇంటికి పంపించగా భరించలేక తన ఇంటికి వచ్చిన తర్వాత విషయం సర్ది చెప్పి కుటుంబ సభ్యులతో మాట్లాడి పంపించినారు. అయినా కూడా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని మూడు నెలల క్రితం మా ఇంటికి వచ్చి ఇంటి వద్దనే ఉంటుందని 2, 23 మే 25 తాను తన భార్య కావేరి కూలి పనులకు వెళ్లారు తన ఇంట్లో తన పెద్ద కూతురు స్నేహ చిన్న కూతురు నీలా కొడుకు డేవిడ్ లను ఇంటి వద్ద ఉంచి వెళ్ళినారూ . 2023 మే 20 న. ఉ 11 గంటల ప్రాంతంలో భూక్య శ్రీధర్ పెట్రోల్ తో వచ్చి తన పెద్ద కూతురు అయిన స్నేహా పై పెట్రోలు పోసి నిప్పంటించాడని తన చిన్న కూతురు నీల పక్కింటి లక్ష్మీ ్మనారాయణ సెల్ ఫోన్ ద్వారా తన భార్యతో చెప్పగా తన భార్య తనకు చెప్పినదని కాలిన గాయాలతో పడి ఉండగా ఇంటికి వచ్చి చూసి గాయాల తో ఉన్న నా కూతురూ ను హాస్పిటల్ కు తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేసిన తదుపరి చనిపోయినదని, గార్ల మండలం, పుల్లూరు గ్రామం, కట్టుకుంట తండాకు చెందిన తన భర్త భూక్య శ్రీధర్,అత్త భూక్య అచ్చుమ్మ మామ భూక్య బాసు భాస్కర్ ల పై చుంచు చుపల్లి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే. సుమన్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఇన్స్పెక్టర్ ఏ. రమాకాంత్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన విచారించారు. భూక్య శ్రీధర్ పై నేరం రుజువు కాగా అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని యెడల 6 నెలల శిక్ష విధిస్తూ భూక్య అచ్చుమ్మ భూక్య బాసు భాస్కర్ ల పై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ్మ నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) హెచ్. సి.లు లచ్చా , పి సుమన్ లు సహకరించారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు వినతి...



**కొత్తగూడెం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ శుక్రవారం కలిసి మెమోరనం అందించారు. ప్రభుత్వం వారి చేసిన జి.ఓ. ట్రైబల్ వెల్ఫేర్ జీవో, ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ద్వారాగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజర్ కమిటి తీర్మానం చేసి 100 శాతం రిజర్వేషన్లు అనులు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నోటిఫికేషన్ ప్రకటనలో, ఆర్టికల్ 244(1) అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ. చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో ఏజెన్సీ డీఎస్సీ , జనరల్ డీఎస్సీ రెండు రకాల నోటిఫికేషన్ ప్రకటించాలి. జనరల్ డీఎస్సీ ని ప్రకటించడం మూలంగా షెడ్యూల్డ్ ఏరియా: ప్రాంతంలో రాజ్యాంగ ఉల్లంఘన అన్యాయం జరుగుతుంది. షెడ్యూల్డ్ ట్రైబ్ లకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్ నాయక్, రమేష్ నాయక్, కల్తీ కృష్ణయ్య పాల్గొన్నారు.




# వేం నరేందర్ రెడ్డిని కలిసిన నూకల...

**పాల్వంచ టౌన్, మార్చి 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ



అభ్యర్థిగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాస గృహంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

**కొత్తగూడెం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆవాజ్ పట్టణ కార్యదర్శి సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ జలాల్ అన్నారు. ఎండాకాలం ప్రారంభం అవడంతో ప్రారంభ దశలోనే విపరీతమైన ఎండలు పెరిగిపోతున్నాయి అన్నారు. జిల్లా నుంచి వివిధ అవసరాల కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తుండడం మన అందరికీ తెలిసిందే అని నేడు మంచినీళ్లు సైతం అమ్మకపు సర్కులాగా మారిపోయింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీ స్టాల్స్ రెస్టారెంట్ హోటల్లో సైతం ఉచిత నీరు ఇవ్వాల్సిన అవసరం ఉన్నప్పటికీ బాటిల్లను ముందు పెట్టేస్తూ బలవంతంగా కొనుగోలు చేసేలా చేస్తున్నారని దాంతో జిల్లా కేంద్రానికి వచ్చే అనేకమంది ప్రజలు వివిధ అవసరాలు బాధలు సమస్య లతో తప్పని పరిస్థితుల్లో నీళ్లు కొనుగోలు చేస్తున్నారని కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ప్రజలు బాగా సంచారం చేసే ప్రాంతాల్లో కార్పొరేషన్ అధికారులు చలివేంద్రాలు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత పాలకుల లాగా కాకుండా చలివేంద్రాలు ఎండాకాలం పూర్తయ్యేలా నిత్యం నీళ్లు ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జాబ్ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలి

**కొత్తగూడెం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త:** జాబ్ నోటిఫికేషన్ లు వెంటనే విడుదల చేయాలని కొత్తగూడెం లో వందలది నిరుద్యోగులు ర్యాలీలు, నిరసనలు నిర్వహించారు. గురువారం అమరవీరుల వీరుల స్తూపం వద్ద నిరుద్యోగులు బైఠాయించి మాట్లాడుతూ... 2లక్షల ఉద్యోగలు ఇస్తాం,జాబ్ క్యాలెండర్ ఇస్తాం అని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండునరా ఏండ్లు అవుతున్నా ఒక నోటిఫికేషన్ ఇవ్వకపోక,గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లు ,పెట్టిన ఎగ్జామ్ లకు కేవలం అపాయింట్మెంట్ లెటర్ లు ఇచ్చి లక్ష ఉద్యోగాలు ఇచ్చాం అని ఒక పచ్చి అబద్ధలు ఆడుతున్నారు అని , ఇప్పటికే ఉద్యోగ నోటిఫికేషన్ లేక 12 మంది నిరుద్యోగులు ఆత్మహత్య లు చేసుకున్నారు అని అయిన ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం లేదు అని వెంటనే జాబ్ నోటిఫికేషన్ లు విడుదల చేయాలి అని నిరుద్యోగ జాక్ భారీ ర్యాలీ లు ,నిరసనలు తెలపడం జరిగింది.



# పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్సంగమం

**- ప్రారంభించిన చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని**

**- నిరంతరం కొనసాగుతుందన్న పల్లా కొండలరావు**

**- ధ్యానం శిక్షణ ఇచ్చిన కట్టమూరి పూర్ణ చందర్ రావు**



**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం లో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి సత్సంగమం కార్యక్రమం జరిగింది. సర్పంచ్ కాటేపల్లి అశ్విని ప్రారంభించారు. సత్సంగమం వల్ల గ్రామాభివృద్ధికి సహకారం అందించే అవకాశం కలగాలని ఆకాంక్షి ంచారు. పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ సత్సంగమం అంటే మతపరమైన కార్యక్రమాలు కావన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకుందాం అన్న తమ సంస్థ లక్ష ్యం మేరకు గ్రామంలో రేపటి తరం వారిలో నైతిక విలువలు పెంపొందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఖమ్మం పిరమిడ్ ఆధ్యాత్మిక సంస్థ బాధ్యులు కట్టమూరి పూర్ణ చందర్ రావు విద్యార్థులు, గ్రామస్తుల చేత ధ్యానం చేయించారు. ధ్యానం ద్వారా ఆత్మజ్ఞానం పెంచుకుంటూ మంచి పౌరులతో మంచి సమాజాన్ని రూపొందించవచ్చునన్నారు. పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే ఐదు పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సభ్యులు కొండేటి అప్పారావు, భక్తాంజనేయ స్వామి ఆలయం చైర్మన్ బొగ్గారపు రామచంద్రయ్య, మలినాధ మహానాగ శివాలయం చైర్మన్ తాళ్లూరి రామారావు, పల్లెప్రపంచం నేత్రనిధి బాధ్యులు చలమల అజెయ్ కుమార్, పూజారి వజ్రాల రాధాకృష్ణ, రచ్చా మధు సూదన్ రావు, కొండేటి ప్రవీణ్ గారు, తన్నీరు రత్నాకర్ రావు, మురళీ గారు, దారెల్లి మురళీకృష్ణ , చామర్తి వెంకటేశ్వర్లు, లక్ష్మీ ్మనారాయణ, కంచర్ల వెంకటేష్, ఏడ్పూతల పుండరీ, కొణకంచి ధనమ్మ, వజ్రాల మహాలక్షి ్మ, బొగ్గారపు రాజ్యలక్షి ్మ, కొండా వరలక్షి ్మ, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు ప్రారంభించిన చైర్పర్సన్

**- త్వరితగతిన పనులు పూర్తయ్యేందుకు కృషి చేస్తాం**



**మధిర మార్చి 6 ప్రభాతవార్త :**

పట్టణంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు. పట్టణంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం ప్రాంతంలో లాంఛనంగా ఎన్పీడీసీఎల్ డి ఈ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులకు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ మధిర పట్టణం ను మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ అభివృద్ధి పనులకు గాను కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు ద్వారా పట్టణం మెట్రో సిటీలతో సమానంగా అభివృద్ధి పథంలో అడుగులు వేయనున్నదని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభం కానున్న ఈ పనులు త్వరితగతి న నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యే విధంగా అధికారులు నిర్వహించాలని ఆమె కోరారు. అనంతరం డి ఈ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.28.14 కోట్లతో చేపడుతున్న ఈ పనులు పట్టణములో ప్రమాదాలు లేని విద్యుత్ సరఫరా కు మార్గం సుగమం కానున్నదని అన్నారు. కేబుల్ లైన్ నిర్మాణాలు పూర్తయితే అవంతరాలు లేని విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు. పనులను చేపడుతున్న క్రమంలో విద్యుత్ శాఖతోపాటు మున్సిపల్ శాఖ,టెలికాం, తాగునీటి సరఫరా, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కేబుల్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన రవికుమార్ కౌన్సిలర్లు బోడెపుడి రేవతి, నాగార్జున తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా నాయకులు రంగా హనుమంతరావు పాటిబండ్ల సత్యంబాబు కర్నాటి రామారావు మాగం ప్రసాద్ రంగా శ్రీనివాస్ దోర్నాల సునీల్ మోదుగ బాబు ఎర్రమదాసు ప్రభాకర్ తలుపులు వెంకటేశ్వర్లు డేవిడ్ బోడిపుడి గోపి సామినేని రామనాథం బుల్లెద్దు రాజేంద్ర అద్దంకి రవికుమార్ సాలిక సురేష్ తదితరులు ఉన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఫౌండేషన్ నిర్వాహకులు కందుకూరి రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 52 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్స్, పెన్నులను అందజేశారు.గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని కందుకూరి రాకేష్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల సమయంలో అవసరమైన సామాగ్రి అందించడం అభినందనీయమని, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ



**మధిర మార్చి 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళికా లో భాగముగా ఈ రోజు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోన ధని కుమార్ వార్డు కౌన్సిలర్లు 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించడం జరిగినది. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యచరణ అమలులో భాగంగా ముందుగా ప్రజాప్రతినిధులు, అధికారులు, మెప్మా స్వయం సహాయ సంఘాలమహిళల తో ప్రారంభ సభ నిర్వహించారు. సందర్భంగా ఈ ప్రణాళిక విజయవంతం లక్ష ్యంతో అందరూ ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యచరణ ప్రణాళికలో భాగంగా పొందుపరిచి 10 థీమ్ లలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందనీ కమిషనర్ తెలిపారు. ప్రతి వార్డులో నిర్వహించే ఈ ప్రణాళిక లో భాగంగా సమన్వయంతో లక్ష ్యం విజయవంతమయ్యేలా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని చైర్పర్సన్ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఇ నరేష్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ కుమార్, శానిటేషన్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు సిబ్బంది పాల్గొన్నారు.

**- పదోవ వార్డులో శానిటేషన్ పనులు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక లో భాగముగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోన ధని కుమార్, వార్డు కౌన్సిలర్ బోడేపూడి రేవతి కౌన్సిలర్లు 10వ వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎన్నం కోటేశ్వరావు రమణా నాయక్ నకిరికంటి రాజేశ్వరి దారానాగార్జున మోదుగు నాగలక్ష్మి వై.చారులత సిబ్బంది పాల్గొన్నారు.




# పోగొట్టుకున్న 60వేల నగదును అప్పగించిన పోలీసులు

**మధిర మార్చి 6 ప్రభాతవార్త :**



నగదు పోగొట్టుకున్న రైతుకు అరగంటలో సదరు మొత్తాన్ని పోలీసులు అప్పగించిన సంఘటన శుక్రవారం మధిర పట్టణంలో జరిగింది.ట్రాక్టర్ ట్రక్కు కొనుగోలు చేసేందుకు పట్టణానికి వచ్చిన ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కలగర గ్రామానికి చెందిన రైతు రావుల అప్పారావు తాను తెచ్చుకున్న 60వేల నగదును పట్టణంలోని శాంతి థియేటర్ ప్రాంతంలో పోగొట్టుకున్నాడు ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన టౌన్ ఎస్ హెచ్ ఓ సిఐ దోమల రమేష్ ఎస్సై నవిత కానిస్టేబుల్ శివ రమేష్ లకు విషయాన్ని విచారించాలని ఆదేశించారు. దీంతో ఆ ప్రాంతంతో పాటు సమీప దుకాణాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ను పరిశీలించి బాధితుడు పోగొట్టుకున్న నగదును గుర్తించి సీఐ సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా చోరీలు నేరసంబంధ అంశాలలో ఉపయోగపడతాయని సూచించారు. పోగొట్టుకున్న నగదును రికవరీ చేసిన ఎస్సై కానిస్టేబుల్ లను సీఐ అభినందించారు..

# ఖమ్మం డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసిన టీజీఎస్ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ సోలోమన్

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కరీంనగర్ జోన్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ శుక్రవారం ఖమ్మం డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలోని వివిధ విభాగాలను సందర్శించి ఉద్యోగులతో మాట్లాడారు. డిపో అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు.ఖమ్మం డిపోలోని ఉద్యోగులు అందరూ కష్టపడి పని చేసి డిపోను లాభాల బాటలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తే సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.అనంతరం ఖమ్మం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్లను పరిశీలించారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బస్సుల రాకపోకలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఇక ఖమ్మం డిపో గ్యారేజీలో మెకానిక్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ' టీమ్-20 సభ్యులతో సమావేశమై డిపో లాభనష్టాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం..

**- కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ఆధ్వర్యంలో పారిశుధ్య చర్యలు**





**పాల్వంచ టౌన్,మార్చి 6 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత పాల్వంచ 46వ డివిజన్‌లో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పాత పాల్వంచ ప్రాంతంలోని నాలుగు మంచినీటి బావుల్లో బ్లీచింగ్ పౌడి చల్లించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహించి ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మైసమ్మతల్లి దేవాలయం వెనుక బజార్ ప్రాంతంలో డ్రైనేజీ క్లీనింగ్ నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద ఉన్న చెత్త కుప్పలను తొలగించారు. అలాగే డ్రైన్లకు, రహదారి పక్కన పెరిగిన మొక్కలు, చెట్లను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, గ్రూప్ సభ్యులు, మహిళలు, పాత పాల్వంచ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో బంజారా కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థలం పరిశీలన



**పాల్వంచ టౌన్,మార్చి 6 (ప్రభాతవార్త):**
పాల్వంచ మండలంలోని కేపీ జగన్నాధపురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ చివరన ఉన్న స్థలాన్ని బంజారా కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం శుక్రవారం గ్రామ పెద్దలు పరిశీలించారు. బంజారా సమాజ అభివృద్ధి దృష్ట్యా కమ్యూనిటీ భవనం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించేందుకు ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ గ్రీన్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్, లంబాడ జాతి కుల సంఘం నంగారభేరి, లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ కుశ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు బద్రునాయక్, రవి నాయక్, సిపిఐ గ్రామ కార్యదర్శి సీతారాం నాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా కళ్యాణ్, ధర్మసోత్ రాములు, ధర్మసోత్ సేవియా, ధర్మసోత్ రమేష్, ప్రసాద్, చందునాయక్, లక్ష్మణ నాయక్, మంజా నాయక్, లోక్యా నాయక్, చాంప్లా నాయక్, బాబు నాయక్, మాలు నాయక్, మూడుబిచ్చ హేమన, సాధు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో 99 రోజుల ప్రగతి కార్యక్రమం

**- నటరాజ్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం**



**పాల్వంచ టౌన్,మార్చి 6 (ప్రభాతవార్త):**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం పాల్వంచలోని నటరాజ్ సెంటర్ వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పేర్కొన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటోలలోనే వేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, జవాన్లు, ఆవుల జాన్సన్ రెడ్డి, సంకినేని సోమేశ్వరరావు, తుంగపాటి లక్ష్మీనారాయణ, చప్పిడి ప్రభాకర్, కిషోర్ తదితరులు, ప్రజలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రధానం...

**- 56వ డివిజన్లో పారిశుధ్య కార్యక్రమం**

**- పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతిప్రియ**



**కొత్తగూడెం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త:**
ప్రజాపాలనలో కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం 56వ డివిజన్ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న కాల్వలను కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది శుభ్రపరుస్తున్నారు. అదే విధంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా శాంతిప్రియ మాట్లాడుతూ... పరిశుభ్రతే ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా కాల్వలను శుభ్రం చేయించడం ద్వారా దోమల బెడద తప్పుతుందని చెప్పారు. డివిజన్ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు అనునిత్యం నిర్వహిస్తూ మోడల్ డివిజన్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ఇందుకు అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా తనను నేరుగా సంప్రదించాలని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సంధ్య, జవాన్ నవీన్, 56వ డివిజన్ కార్యదర్శి గడ్డం సతీష్ బాబు, రమాదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్‌ను కలిసిన టీఆర్‌వీకేఎస్ నాయకులు

**పాల్వంచ టౌన్,మార్చి 6,ప్రభాతవార్త:**



కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్ రావు టీఆర్‌వీకేఎస్ జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఓ అండ్ ఎం సిబ్బందికి ఇన్‌చార్జ్ ప్రమోషన్లు ఇవ్వాలని నాయకులు చీఫ్ ఇంజనీర్‌ను కోరారు. దీనిపై స్పందించిన చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు డోజర్ ఆపరేటర్లకు రేపు విల్లింగ్‌నెస్ కాల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఎఫ్ఎమ్/గ్రేడ్1 పోస్టుకు సంబంధించిన స్పష్టత కోసం హెడ్‌క్వార్టర్స్ తెలంగాణ జెన్కో హైదరాబాద్ కార్యాలయానికి లేఖ రాసినట్లు తెలిపారు. అనంతరం నాయకులు ఎస్ఈ (ఏ అండ్ పీ)శివ బాల్ రెడ్డి, డిప్యూటీ సీసీఏ పి.రామారావు, డీజీఎం (హెచ్ఆర్)పి.వి.శ్రీనివాస్ మూర్తి కలిసి వారికి కూడా 2026 డైరీ, క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దంచనాల రాంబాబు, పాశం రవిబాబు, కేటీపీఎస్ 5,6 దశల రీజనల్ అధ్యక్షుడు కురిమెళ్ళ రవికుమార్, కార్యదర్శి ఎం.డి. సుభాని, వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మరాజుల నాగేశ్వరరావు, కోశాధికారి పప్పు విజయశంకర్, బ్రాంచ్ అధ్యక్షుడు పఠాన్ ఖాన్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం శ్రీను, నాయకులు శేషుబాబు, బన్సీలాల్, సాయి శ్రీను, రమేష్, నరసింహారావు, ఆర్టిజన్ నాయకులు పుల్లం రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ అంకిత్‌ను కలిసిన ఖాసిం

**పాల్వంచ టౌన్,మార్చి 6 (ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా అధికార బాధ్యతలు స్వీకరించిన అంకిత్ ఐఏఎస్‌ను పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు, రంగస్థల నటుడు, గాయకుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జానపద కోశాధికారి ఖాసిం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి ఆయన చేపట్టనున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఖాసిం శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని కోరుతూ కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

## 800 రోజుల్లో చేయలేనిది 99 రోజుల్లో చేస్తారు..?

**- ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలకే దిక్కులేదు**

**- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**కొత్తగూడెం, మార్చి 6 ప్రభాతవార్త:**
800 రోజుల్లో చేయలేనిది ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల్లో సాధించగలరా అని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ్మ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలకే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని పేరు మార్చి హడావిడి చేస్తున్నారని మండిపడ్డారు. రైతు భరోసా రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. షాపుల్లో దొరకాల్సిన యూరియాను యాపుల్లో పెట్టారని, ఆ యాప్ లో కూడా యూరియా దొరకక రైతులు రైతు వేదిక చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నాటి నుంచి హడావిడి సృష్టించడం తప్ప ఒక్క పని పూర్తి చేసిన పాపాన పోలేదని చెప్పారు. కళ్యాణ లక్షి ్మతో పాటు తులం బంగారం ఇవ్వలేదని, రూ.2వేల నుంచి 4 వేలకు పెంచుతామన్న పెన్షన్ ఊసేత్తడం లేదని విమర్శలు గుప్పించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని వాగ్దానం ఇచ్చి వారికి నేటికి ఇస్తానన్న రూ.2500 కూడా ఇవ్వలేదని అన్నారు. చదువుకుంటున్న యువతులకు స్కూటీలు ఎక్కడా..?, అలాగే నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం పేరిట అప్లికేషన్లు స్వీకరించి మూలన పడేశారని పేర్కొన్నారు. ఏడాది లోగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అని చెప్పి నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని తెలిపారు. దాంతో ఈరోజు భద్రాద్రి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత రోడ్డెక్కి నిరసన చేపట్టిన దాఖలాలు కళ్ళముందు కట్టినట్టు కనిపిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కొత్తగూడెం మున్సిపల్ కార్మికులకు అందాల్సిన అలవెన్స్ లు కూడా ఇవ్వడం లేదని చెప్పారు. డైవర్షన్ పాలిటిక్స్ ఆపి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.




# జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యుజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతి

**- అధికారులతో చర్చించి సత్వరమే పరిష్కారానికి హామీ**

**ఖమ్మం మార్చి 6 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టియుడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో ప్రగతి ప్రణాళిక పై జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్రం రెవిన్యూ శాఖ మంత్రిని కలిసిన టిజె యఫ్ నాయకులు , వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని , జర్నలిస్టులకు అక్రిడేషన్ కుదింపు చేసే జీవో నెంబర్ 252 సరిచేసి అర్హులైన వారందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని కోరారు. గత ఎన్నో రోజులుగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. అనంతరం మంత్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఉన్నతాధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి ఓ స్పష్టమైన నిర్ణయాన్ని తెలుపుతామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యూనియన్ నేతలకు హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో టియుడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం



శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి వెన్నబోయిన సాంబశివరావు, టెంజ్ జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శులు బిగ్ టివి భాస్కర్, ఆర్ టి వి ఉదయ్, సిక్స్ టివి హరీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మెట్రో వెంకటరెడ్డి, జిల్లా నాయకులు తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ విజన్‌లో పెయింటింగ్ కళా ప్రదర్శన

**- విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయం**

**- అకడమిక్ డైరెక్టర్లు కార్తీక్, స్ఫూర్తి**

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 6, ప్రభాతవార్త:**





ఖమ్మం నగరంలోని న్యూ విజన్ పాఠశాల ప్రైమరీ స్కూల్ విభాగం విద్యార్థులలో దాగి ఉన్న చిత్రలేఖన సృజనాత్మకతను వెలికి తీయడానికి శుక్రవారం ˇకాన్వాస్ కార్నివాల్ పేరిట చిత్రలేఖన ప్రదర్శనను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. దాదాపు 150కు పైగా చిత్రాలను విద్యార్థులు అద్భుతంగా గీసి ప్రదర్శనలో ఉంచారు. కాన్వాస్ వస్త్రంపై బొమ్మలు గీయడం ఒక ప్రత్యేకమైన కళ అని, చిన్న వయసులోనే విద్యార్థులు ఈ కళలో నైపుణ్యాన్ని ప్రదర్శించడం ఎంతో ప్రశంసనీయమని కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖ చిత్రకారులు హ్యారీ నవీన్, సంతోష్,డి.సతీష్ అభినందించారు. చిన్నారులు గీసిన చిత్రాలను చూసి వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఐదో తరగతి విద్యార్థులు ఇంత చిన్న వయసులోనే అద్భుతమైన చిత్రాలను గీసి రంగులు అద్దడం వారి సృజనాత్మకతకు, దృష్టికోణానికి నిదర్శనమని పాఠశాల అకడమిక్ డైరెక్టర్ పి. స్ఫూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, పి.స్ఫూర్తి, ప్రిన్సిపాల్స్, చిత్రలేఖన ఉపాధ్యాయులు ఐ.సతీష్, డి.సతీష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిఔ**

**ఖమ్మం మార్చి 6, ప్రభాతవార్త :**



అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల పాఠశాల నిర్మాణ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనుల ప్రతి భాగాన్ని పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహరీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, గ్రీనరీ, మొక్కలు, టైల్స్, ప్రత్యేకంగా టాయిలెట్స్, తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ రూం తదితర సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అంధ పిల్లల చదువుల కోసం వారి తల్లిదండ్రులు ప్రజావాణిలో అర్జీలు ఇచ్చినప్పుడు ఒక ఆలోచనతో అంధుల భవిష్యత్తుకు కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు కార్యచరణ చేపట్టి నేడు పూర్తి దశలలో ఉన్న పనుల పట్ల కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. అంధుల బ్రెయిలీ లీపి కోసం ప్రత్యేకమైక డిజిటల్ అడియో డివైజర్ ద్వారా అంధ విద్యార్థి ఉపయోగించే విధానం పరిశీలించారు. అంధ విద్యార్థిని జి. భవాణి ఇలాంటి అధునాతన సౌకర్యాలు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసినందుకు కలెక్టర్ భావోద్వేగాలకు లోనయ్యారు. జిల్లాలో అంధ విద్యార్థులు ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. అంధుల విద్యా అవకాశాల దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ఆడియో సూచనలు తో పాఠాలు మరింత సులభంగా అర్థమయేందుకు బ్రెయిలీ లీపి చదవటం, టైప్ చేయటం, రాయటం నేర్పడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన బ్రెయిలీ లిటరసీ డివైస్ లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. దృష్టి, కంఠ పరిమితి ఉన్న విద్యార్థులు తామే బ్రెయిలీ నేర్చుకోవచ్చని, పాఠ్యాంశాలు, ఆట అంతర్లీన పాఠాలు ద్వారా ఆటలు, పరీక్షలు, వ్యాయామాలు ఆడియో ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు.అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించామని అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన, సమతౌల్యం వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా వాతావరణం ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకుండా చైల్డ్‌సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్, అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఉన్నాయని తెలిపారు.అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు, సమకూర్చమని, అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఈఈ మహేష్ బాబు, సీఎంవో ప్రణీవ్ కుమార్, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు ఉన్నారు.

# జేఎన్టీయూహెచ్ ఫలితాల్లో మెరిసిన ప్రియదర్శిని విద్యార్థినులు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 6 ప్రభాతవార్త:**



జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ విడుదల చేసిన ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో, ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు.సిఎస్సి విభాగానికి చెందిన తేనె మోహిత 9.25, కోడె అఖిల 8.95, టి అనక 8.4, యు నాగేశ్వరి 8.3 జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభను చాటారు.ఏఐడీ విభాగానికి చెందిన ఏ త్రివేణి, జై హన్సిక రెడ్డి 8.45, జీ చిన్మయి రెడ్డి 8.3 జీపీఏ సాధించారు.సిఎస్ఎం విభాగానికి చెందిన టి.అంకిత, వై.లక్ష్మి ప్రసన్న 8.9, కే.ప్రసన్న 8.6 జీపీఏ సాధించారు.ఈసీఈ (ఇ సి ఇ ) విభాగానికి చెందిన పి జోష్న 9.4, బి పూజ 8.65 జీపీఏ సాధించి కళాశాలకు గర్వకారణమయ్యారు.ఈ సందర్భంగా అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన అధ్యయనం, అధ్యాపక బృందం నిరంతర మార్గనిర్దేశం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకనామిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు ఐ నరసింహారావు, ఎం వెంకటేశ్వరరావు, డి రమేష్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ త్రిశక్తి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన

**ఖమ్మం అర్బన్, మార్చి ప్రభాతవార్త:**

ఖమ్మం 4వ డివిజన్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఏరియా కైకొండాయిగూడెం రోడ్ ఖానాపురం శ్రీ అంకమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవస్థానం శ్రీ త్రిశక్తి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఎంతో భక్తిశ్రద్ధలతో మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్ము భాస్కర్ రావు కుసుమ దంపతులు , కోశాధికారి గుండోజు రామారావు , కార్యదర్శి రెడ్డి బోయిన వరలక్ష్మి , ఉపాధ్యక్షులు దంతాల కేశవులు , రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు , యలమందల రామారావు , ప్రచార కార్యదర్శి కేశోత్ సుందర్ , కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ జనార్ధన చారి , సలేంద్ర మురళీధర చారి , నార్ల మల్సూరు , బూడిగె కృష్ణ , కోరు బోతుల అవినాష్ ,రెడ్డి రఘుతేజ , మామిడి మాధవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అనుభవాలు

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 06;



పీఎంశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ అశ్వాపురం పాఠశాల విద్యార్థులు ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా మార్చి 06 న అశ్వారావుపేట అగ్రికల్చర్ యూనివర్సిటీ, పామాయిల్ ఫ్యాక్టరీ, నర్సరీ,రుద్రంపూర్ చిల్డ్రన్స్ పార్క్ లను సందర్శించారు.అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు వివిధ రకాల మొక్కల రకాలు, వాటి పెరుగుదల, కూరగాయలకు సంబంధించిన తోటలను ,పుష్పాలకు సంబంధించిన వివిధ రకాల మొక్కలను పరిశీలించి వాటి ఉత్పత్తుల కాలములను,వాటి సంరక్షణ,వాటి మార్కెటింగ్ గురించి తెలుసుకున్నారు. వాతావరణం పరిశీలించుటకు ఉష్ణోగ్రత, నీటి ఆర్ధత, గాలి



వేగాన్ని కొలిచే యంత్రాలను సందర్శించి అవి పని చేసే విధానాన్ని తెలుసుకోవడం జరిగింది.పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నందు పామాయిల్ గెలలను వాటి యందున్న గింజల యొక్క క్వాలిటీని పరిశీలించుట,పామాయిల్ తయారీ,వేస్ట్ మెటీరియల్ తోటి కరెంటు ఉత్పత్తి చేసే విధానాన్ని తెలుసుకోవడం జరిగింది.నర్సరీలను సందర్శించి వివిధ రకాల పూల మొక్కలను పరిశీలించడం జరిగింది. రుద్రంపూర్ చిల్డ్రన్ పార్క్ సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణం లో ఈ కార్యక్రమాన్ని ముగించారు.విద్యార్థులు చాలా చక్కగా క్షేత్రస్థాయిలో విషయపరంగా ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడం వారి పరిజ్ఞానం పెరుగుతుందనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. యోగితావేణి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ జ్యోతి, ప్రశాంతి కుమారి ,ప్రసన్న, పద్మావతి,సుధ, శ్రీను, హనుమంతరావు, వెంకటకృష్ణ ,కృష్ణ, వరలక్ష్మి ్ర పాల్గొన్నారు.

## చిన్నారికి అండగా నిలిచిన జనం కోసం మనం సంస్థ

- అండగా నిలిచిన మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు

అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 06;

అశ్వాపురం మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన రూత్విక్ (2) ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా తల్లిదండ్రులు వైద్య ఖర్చులకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతు దాతల సహాయం కోరారు.అమ్మగారిపల్లి గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి అజార్ ప్రత్యేక చొరవ తీసుకొని దాతలకు చిన్నారి ప్రాణాపాయ స్థితి వివరించి విరాళాలు సేకరించారు. జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ వారు 20000, అశ్వాపురం మండలం అధికారులు సిబ్బంది ద్వారా సేకరించిన 22000 మొత్తం 42 వేల రూపాయలు ఈరోజు ఖమ్మం లోని



అంకుర్ ఆస్పత్రిలో చిన్నారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ యూ డి సి పద్మావతి, అమ్మగారిపల్లి సర్పంచ్ ఇర్పా కవిత, పంచాయతీ కార్యదర్శులు వేణుప్రియ, ఎస్కే అజార్, దొడ్డ శరత్, జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రోహిత్ ఎస్.కె అజార్ ఎస్కే అంకుష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలి

- సమిష్టి కృషితో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి సాధించాలి

- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి సీఅండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 06:



202526 సంవత్సరానికి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తిని సాధించుటకు ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని,వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్నారు.ఆయన శుక్రవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా పీకే ఓసీ 2, పీకే ఓసీ 4 ఉపరితల గనులను సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గ ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఓసి2 క్వారిలో కోల్ బెంచ్ సందర్శించి సంబంధిత అధికారులతో యంత్రాల పని తీరును



గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ షావేల్స్ భారీ యంత్రాల పని తీరుతో పాటు, షావేల్స్ ద్వారా బొగ్గు లోడింగ్ చేసే ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా ఓసి4 ఉపరితల గనిలో పని చేయుచున్న సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా జరుగు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 202526 సంవత్సరానికి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తిని సాధించుటకు ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని, వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలన్నారు.యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని అన్నారు. రక్షణ, నాణ్యతకు పెద్ద పీట వేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ ) ఎల్వీ సూర్యనారాయణ , డైరెక్టర్ (పీ అండ్ పీ )కే.వెంకటేశ్వర్లు, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, జిఎం(సీడీన్ )టి శ్రీనివాస్, ఏరియా ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, పిఓ పికేఓసి ఏజెంట్ ఏం. శ్రీరమేశ్, కొండాపురం మైన్ ఏజెంట్ వేణు మాధవ్, మణుగూరు ఓసీ పీవో ఈ. శ్రీనివాస్ , ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, ఏ ఎస్ వో శ్రీ వెంకట్ రావు , ఏజీఎం (ఐ ఈ ) ఏం. రాంబాబు, డిజిఎం (పర్సనల్ ఎస్ రమేశ్, డివై. సిఎంఓ డాక్టర్ జ్యోతిర్మయి , పికేఓసి ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్, పీకే ఓసీ 2 మేనేజర్ సురేశ్, ఓసి4 మేనేజర్ రమణ రెడ్డి ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

- ఏఈ వేణుగోపాల్

పినపాక, ప్రభాతవార్త,పిబ్రవరి 06:

మండలంలో త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది అని విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ తెలిపారు.33 కేవీ ఇ బయ్యారం ఫీడర్లో లైన్ మెయింటెనెన్స్ పనులు, చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు అయన తెలిపారు.అకినేపల్లి మల్లారం నుంచి ఆల్టర్నేట్ సప్లై తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మండల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సింగిల్ ఫేజ్ కరెంట్ మాత్రమే ఉంటుంది అని,త్రీ ఫేజ్ కరెంట్ ఉండదు అని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ వేణుగోపాల్ కోరారు.




## ప్రజావాణి - ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న అధికారులు, సర్పంచులు

- పారిశుద్ధ్య పనులలో పాల్గొన్న అధికారులు

పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 06:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజావాణి - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో స్థానిక సర్పంచులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. మార్చి 6 నుంచి 12 వరకు గ్రామాలలో అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంకీర్త్,ఎంపీఓ వెంకటేశ్వరరావు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయాలను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టి పరిసర ప్రాంతాలలో చెత్తను సేకరించారు.గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రజలు సైతం విధిగా సహకరించాలని అధికారులు సూచించారు. గ్రామపంచాయతీలలో సర్పంచులు, గ్రామపంచాయతీ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్య ప్రతిజ్ఞ చేశారు. భూపాలపట్నం పాండురంగాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి05:

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాల ప్రాగాణంలో శుక్రవారం పరిసరాలను శుభ్రత నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డి భద్రయ్య ప్రారంభించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రపరచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఆవశ్యతను ఈ సమావేశంలో తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాలియా, వీణ, డాక్టర్ భాస్కర్ రావు, డాక్టర్ సాంబమూర్తి, నాగిరెడ్డి, నరసింహారావు, పద్మ, కవిరాజ్ ,కారం శిరీష,బూర్గుల సతీష్, సోడే నవీన్, శ్రీకళ సువర్ణ, స్నేహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### - తల సేమియా వ్యాధిపై అవగాహన....

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హైదరాబాదు బ్లడ్ వారియర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు తల సేమియా జన్యుపరమైన వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ వారియర్ సంస్థ కోఆర్డినేటర్ రాజాసింగ్, నిఖిల తదితరులు పాల్గొన్నారు.



## షెడ్యూల్ ప్రకారం ప్రజాపాలన

**- ప్రగతి ప్రణాళికను అన్ని పాఠశాలలలో అమలు చేయాలి - జిల్లా విద్యాశాఖ**

**టేకులపల్లి మార్చి 6 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేజీబీవీ టేకులపల్లిలను సందర్శించి, షెడ్యూల్ ప్రకారం స్టాఫ్ మీటింగ్ ను ఏర్పాటు చేసి, కమిటీ ఏర్పాటు చేసుకొని, స్పెషల్ డ్రైవ్ లో పాఠశాలల్లోచేయవలసిన పనులపై సమీక్ష నిర్వహించుకొని ప్రోగ్రామ్‌ను ప్రారంభించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు ముఖ్యంగా పరిశుభ్రత, పారిశుధ్యం, సంస్థాగత నిర్వహణ మరియు పరిపాలన సామర్థ్యం వంటి విషయాలపై శ్రద్ధ



వహించి కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు నాగరాజ శేఖర్, కమ్యూనిటీ మోబిలైజేషన్ అధికారి యస్. కె. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్ ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం

**ఇల్లందు, మార్చి 6, ప్రభాతవార్త:**

కోరం పుల్లయ్య సింగమ్మ మెమోరియల్ ఇన్విటేషన్ల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నేటి నుంచి జెకె కాలనీలోని సింగరేణి క్రీడా మైదానంలో నిర్వహించినట్లు నిర్వాహకులు మహమ్మద్ మునావర్, సుజిత్, సుమిత్ లు తెలిపారు. శుక్రవారం స్థానిక




విలేకరులతో మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ 7, 8 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి విన్నర్ కు రూ. 10వేలు, షీల్డ్, రన్నర్ కు రూ. 5వేలు, షీల్డ్, బెస్ట్ షాట్ ట్రోఫీ, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ట్రోఫీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్

**ఇల్లందు, మార్చి 6, ప్రభాతవార్త:**

ఖమ్మంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా మంత్రి పొంగులేటి తీసుకుంటున్న ధైర్యమైన నిర్ణయాలు ప్రజలలో మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయన్నారు.. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం మంత్రి పొంగులేటి ప్రత్యేక దృష్టి సారించడం సంతోషకరమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి సహకారం ఎంతో ఉందని కొనియాడారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సైతం నియోజకవర్గ



అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అగ్రభాగాలలో నిలిపేందుకు నిరంతరం కృషి చేయాలని చైర్ పర్సన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న కృష్ణ సాగర్ ఐటిఐలో అప్రెంటిస్ షిప్ మేళ

**బూర్గంపహాడ్,ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. నందు ఐ.టి.ఐ. పాసైన అభ్యర్థులకు వివిధ పరిశ్రమలో అప్రెంటిస్ షిప్ శిక్షణ కొరకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా ఈనెల 9వ తేదీన నిర్వహించ నున్నట్లు కృష్ణ సాగర్ ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ ధర్మాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్రెంటిషిప్ మేళ కార్యక్రమానికి టీకేఐఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చర్లపల్లి, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ నాచారం కంపెనీ ప్రతినిధులు హాజరు కానున్నారనీ ఆయన



తెలిపారు. ఐ.టి.ఐ. పాసైన అభ్యర్థులు ముందుగా ఆన్లైన్ వెబ్‌సైట్ నందు వారి పేరు నమోదు చేసుకొని నకలు కాపీని ఒక బయోడేటా ఫాం, సంబంధిత విద్యార్హత ధృవీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిస్ మేళాకు హాజరు కావలెనని ఆయన తెలిపారు. ఈ మేళాలో జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐలలో చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులని ఆయన పేర్కొన్నారు.

## శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం విద్యార్థులకు ఉపయోగపడేలా కృషి చేస్తా

**- బెంగళూరులో ఆర్ఐఈఎస్ఐలో శిక్షణ పొందిన దుమ్ముగూడెం ఉపాధ్యాయుడు మళ్ల మోహన్ కుమార్**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** బెంగళూరులోని ఆర్ ఐ ఈ ఎస్ ఐ లో 30 రోజులపాటు జరిగిన ఉపాధ్యాయుల శిక్షణలో తాను శిక్షణ పొందిన ప్రతి అంశం ఏజెన్సీలోని పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా కృషి చేస్తానని దుమ్ముగూడెం మండలం పెద్దపాడు ఎంపిపి ఎస్ పాఠశాల ఎస్జిటి ఉపాధ్యాయుడు మళ్ళ మోహన్ కుమార్ అన్నారు ఇన్ సర్వీస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల రెసిడెన్షియల్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు బెంగళూరులో నిర్వహించారు ఈ శిక్షణకు తెలంగాణ రాష్ట్రం నుండి పలువురు ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారు అందులో



దుమ్ముగూడెం మండలం పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ ఒకరు శుక్రవారం శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆర్ ఐ ఈ ఎస్ ఐ డైరెక్టర్ సి సుప్రియనో మందారో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు ఆయన చేతుల మీదుగా శిక్షణ పత్రాలను ఉపాధ్యాయులకు అందించారు సెక్షన్ అ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ తన అభిప్రాయాలు వేదికపై వివరించారు అనంతరం భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయానికి సంబంధించిన శాలువాతో అతిథులను సన్మానించారు అలాగే స్వామివారి తలంబ్రాలను కూడా అందజేశారు త్వరలో జరగబోయే శ్రీరామనవమి స్వామి వారి కళ్యాణానికి భద్రాచల పుణ్యక్షేత్రానికి రావలసిందిగా అతిథులను ఆయన ఆహ్వానించారు శిక్షణలో ఎంతో ముఖ్యమైన విషయాలను గ్రహించామని అట్టి అంశాలన్నీ విద్యార్థులకు ఉపయోగపడేలా తమ వంతు కృషి చేస్తానని వేదికపై ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ ను పలువురు అతిథులు ప్రొఫెసర్లు అభినందించారు ఈ కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ తెలంగాణ ఇన్చార్జ్ రవి నారాయణ చక్ర కుడి కోర్స్ డైరెక్టర్ హితేష్ సి భగత్ ప్రొఫెసర్ పూజ గిరి సుమన్ బండి ఉస్మా ఎస్ రాహుల్ పలువురు దక్షి ణ భారత దేశ రాష్ట్రాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి పాడే మోసిన - ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి మార్చి 6 ప్రభాతవార్త :**



ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా చైర్మన్ గోనెల విజయలక్ష్మి భౌతికయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య . వారి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. తీవ్ర భావోద్వేగానికినికి గురైన కోరం కనకయ్య, గుండెపోటుతో మరణించిన గోనెల విజయలక్ష్మి భౌతికాయానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించించారు . వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. వారితోపాటు డిసిసి ప్రెసిడెంట్ తోట దేవి ప్రసన్న ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ఉమా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తన రాజకీయ గురువుగారైన గోనెల నారాయణ సతీమణి విజయలక్షి ్మ జిల్లా ప్రజలకు అనేక సేవలు అందించారాని, భర్తను, కొడుకును కోల్పోయినప్పటికి అనేక ఒడి దుడుకులను ఎదుర్కొని రాజకీయాల్లో అత్యునత స్థాయి జిల్లా పరిషత్ చైర్మన్ గా ప్రజలకు అంచించిన సేవలను స్మరిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి చెందారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో పాల్గొన్న - ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్

**టేకులపల్లి మార్చి 6 ప్రభాతవార్త :**



లంబాడాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో ఐటీడీఏ పీవో రాహుల్ ఎమ్మెల్యే వెంకట్రావు తో కలిసి పాల్గొన్న జిఎల్ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష ్మణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ బాల బ్రహ్మచారి శివ అవతారి కలియుగంలో పుట్టిన యుగ పురుషుడని అన్నారు. యావత్ భారత దేశంలో సుమారు 15 కోట్ల బంజారా జాతి బిడ్డలు ఆరాధించే ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. సేవాలాల్ మహరాజ్ తండలో ఏర్పాటు చేసిన నాయక్, కార్భారీ వ్యవస్థనే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారే చెప్పుకొచ్చారని, రాజ్యాంగం రాసే సమయంలో తండా నాయక్, కార్భారి వ్యవస్థను పరిశీలించే ప్రజాస్వామ్య వ్యవస్థ తీసుకొచ్చారని చెప్పారు. షెడ్యూల్ ఏరియా ప్రాంత గిరిజనుల కోసం జిఓ 3 స్థానంలో ప్రత్యక జిఓ ను తెచ్చేలా అసెంబ్లీ తీర్మానిన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి గన్యా నాయక్, డిడి అశోక్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ధర్మ గురు పూజారి బానోత్ భోజ్యా నాయక్, తేజావత్ మోహన్ లాల్, బాదావత్ గోవింద్, సంఘ సెక్రటరీ జనరల్ రమేష్ నాయక్, వైస్ చైర్మన్ లావుడ్య ప్రసాద్, మోహన్, సైదులు, ప్రతాప్ సింగ్, రాంచందర్, రామకృష్ణ, కౌశిక్ నాయక్, రంజిత్, బిచ్చు నాయక్, రామదాస్, బన్సీలాల్, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ప్రారంభమైన 99 రోజుల ప్రగతి ప్రణాళిక

**దమ్మపేట, మార్చి 6 (ప్రభాతవార్త):**

మండల కేంద్రం దమ్మపేటలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రమంలో దమ్మపేట పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి పాలక వర్గ సభ్యులు, ప్రధాన సెంటర్ బాలాజీనగర్ రోడ్డుకు ఇరువైపుల చెత్తను తొలగించి శుభ్రం



చేసే డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బండి అనంత్ కుమార్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సన్నాహక సమావేశం, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ప్రజా సంస్థల శుభ్రత, చెత్త వేరు చేసి సేకరణపై అవగాహన కార్యక్రమం, వీధులు, డ్రెయిన్ల శుభ్రపరచడం, మంచినీటి ట్యాంకులను శుభ్రపరచడం, నిరుపయోగ బావులు/బోర్లు మూసివేత, గ్రామపంచాయతీ స్థాయి సమావేశం, శుక్రవారం డ్రై డే, నర్సరీ, వీధి కుక్కల నియంత్రణ, సన్మానం ఆరోగ్య శిబిరం, ఓరియెంటేషన్ శిక్షణ, ప్రణాళిక అమలు మొదలగున్నవి నిర్వహిస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, బత్తుల సాయి, చాట్ల శ్రీను, ధర్మసోతు పద్మ, బద్దె వెంకటలీల, చిన్నశెట్టి నాగలక్ష్మి ,పూనెం పోలమ్మ, దాసరోజు రామారావు, విజయ్, సింగ్, గణేష్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లారం రైతు వేదికలో వెబినార్

**దమ్మపేట, మార్చి 6 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వం 202627 బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత వ్యవసాయ రంగానికి ఇచ్చే చేయూత గురించి రైతులకు శుక్రవారం వెబినార్ ద్వారా తెలియజేసారు. ఈ వెబినార్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రైతులను



ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉన్నపంటలు సాగుచేయటం ద్వారా రైతులు లాభం పొందాలని సూచించారు. రసాయన రహిత పంటలు సాగు చేసి నేలలను కాపాడి సేంద్రియ ఉత్పత్తులను సాధించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. సెక్రటరీ స్థాయి అధికారులు, శాస్త్రవేత్తలు వివిధ పథకాల గురించి వివరించారు. కొబ్బరి ప్రోత్సాహక పథకం, జీడిమామిడి కోకో అభివృద్ధి పథకం, బాదం, వాల్నట్, పైన్ నట్ ప్రోత్సాహ పథకం, గంధం, అగార్ వుడ్ ప్రోత్సాహక పథకం, ఫార్మర్స్ రిజిస్ట్రీ, పంటల వైవిధ్యీకరణ మొదలైన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026!!27 ఆర్థిక సంవత్సరం పథకాల గురించి వెబినార్ కార్యక్రమం మల్లారం రైతు వేదిక లో రైతులకు ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఇతర అధికారులు దీప్తి, అనుబాబు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి మేము సైతం ఫౌండేషన్ చేయూత

**అశ్వారావుపేట రూరల్, మార్చి 6 (ప్రభాతవార్త):**

ఇల్లు కాలిన బాధిత కుటుంబానికి మేము సైతం ఫౌండేషన్ దాతల సహకారంతో శుక్రవారం నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. మండల పరిధిలోని కోయ రంగాపురం గ్రామంలో కారం మల్లయ్య ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయి ఇంట్లో ఉన్న అన్ని వస్తువులు పూర్తిగా దగ్ధం అయిన విషయం తెలుసుకున్న మేము సైతం ఫౌండేషన్ టీమ్ దాతల సహకారంతో వచ్చిన ఫండ్(నిత్యవసర వస్తువులు,బియం,బట్టలు, దుప్పట్లు,డబ్బులు) లను వారిగ హానికి వెళ్ళి అందించారు. ఈ కార్యక్రమంలో తంబల్ల రవి, షేక్ జాన్ బి,గూడా ముత్యాలరావు, చిన్నం శెట్టి శ్రీనివాసరావు, కారం రత్నకుమారిపాల్గొన్నారు.



## దాతల సహాయం కోసం ఎదురుచూపు

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) :**

మండల కేంద్రంలో అర్బన్ కాలనీ చెందిన కాళహస్తి భ్రమరాంబ (భర్త రామారావు) గత ఏడాది కాలంగా కిడ్నీ, థైరాయిడ్, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబ సభ్యులు అప్పులు చేసి అశ్వారావుపేట, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ అనేక హాస్పిటల్ చుట్టూ తిరిగారు. తమ వద్ద ఉన్నదంతా ఖర్చు అయిపోవడంతో కనీసం ఆసుపత్రికి తీసుకువెళ్లను పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ఉన్నారు. నిస్సహాయ స్థితిలో దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు స్పందించి తమకు ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం అందించవలసిన వారు 91 33 825137 నెంబర్ కు ఫోన్ పే చేయగలరు.

## ఏకులపోతమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న మెచ్చా

**దమ్మపేట, మార్చి 6 (ప్రభావార్త):**

మండలంలోని మొద్దులగూడెంలో వెంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఏకుల పోతమ్మ



తల్లి తిరునాళ్ళ జాతర మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మెచ్చా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మెచ్చాను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలను సందర్శించిన అశ్వాపురం విద్యార్థులు

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 6 (ప్రభాతవార్త):**

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలను అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. పిఎం శ్రీ ఎక్స్‌పోసర్ విజిట్ విజ్ఞాన యాత్రలో భాగంగా 92 మంది విద్యార్థులు, 12 మంది ఉపాధ్యాయుల బందం కళాశాలలో పలు అంశాలను పరిశీలించారు. వ్యవసాయ విద్య గురించి అవగాహన తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యోగితా రాణి, ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమారి, ప్రసన్న, సుధా, శ్రీను, హనుమంతరావు, క ష్ణ, రామ్ దాస్, వరలక్ష్మి ,వెంకట క ష్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## మండల స్థాయి బాల్ మేళా 2.0 విజయవంతం

### మండల విద్యాశాఖ అధికారి జగపతి

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) :**

మండల స్థాయిలో నిర్వహించిన ఎఫ్ ఎల్ ఎన్ బాల్ మేళ విజయవంతం అయిందని ఎంఈఓ జగపతి అన్నారు. శుక్రవారం ట్రైబల్ వెల్ఫేర్ లో కాంప్లెక్స్ స్థాయిలో జరిగిన బాల్ మేళా 2.0 లో పాల్గొన్న విద్యార్థులను ప్రథమ ,ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఎంపిక



చేసి మండల స్థాయిలో బాల్ మేళ నిర్వహించడం జరిగింది. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేసి ఈనెల తొమ్మిదో తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే బాల్ మేళా వేయడం జరిగింది. యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎంఈఓ జగపతి, ఎంపీడీవో రవీంద్ర రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని నిర్దేశించుటకు ఇటువంటి బాల్ మేళ ఉపయోగకరంగా ఉంటుందని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం, అలాగే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి కూడా మన మండలం నుంచి ఎంపికయ్యేలాగా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆర్. మారెమ్మ, ఉపేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఉషారాణి, రిసోర్స్ పర్సన్ రమేష్ బాబు, రాంబాబు, రామకృష్ణ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల స్థాయి బాలమేళా

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) :**

విద్యార్థుల్లో ప్రాథమిక విద్య, నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా దమ్మపేట మండల కేంద్రంలో బాలమేళా ఉత్సవం శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి జగపతి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల భాష మరియు గణిత సామర్థ్యాలను పరీక్షి ంచే విధంగా పోటీలను నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులలో విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వారి అభ్యాసన స్థాయిని పరిశీలించారు. విద్యార్థుల్లో పఠన శక్తిని పెంపొందించే ఉద్దేశంతో గ్రంథాలయ పుస్తకాలలోని కథలను చదివి వాటిని అనర్గళంగా వివరించే పోటీని నిర్వహించారు. చిన్నారులు కథలు చెప్పిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థుల నూ అభినందించారు. పునాదిలోనే భాష సామర్థ్యాలు, గణిత నైపుణ్యాలు పటిష్టంగా ఉంటే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చని తెలియజేశారు. అనంతరం గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆరు కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోర్టు పెండింగ్ లో ఉన్న స్థలాన్ని డంపింగ్ యార్డ్ కు కేటాయింపు

**జనావాసంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై అభ్యంతరాలు**

**విద్యార్థులు, వృద్ధుల జీవితాలతో చెలగాటం**

**మా గ్రామ సమీపంలో డంపింగ్ యార్డ్ వద్దంటున్న దుద్దెపూడి వాసులు**

*వైరా టౌన్ మర్చి 6 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ కోసం స్థల కేటాయింపు వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చిందనే విమర్శలు వినవస్తున్నాయి. స్థల కేటాయింపు సమయంలో అధికారులు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించటంతో ఈ పరిస్థితులు ఏర్పడినట్లు తెలుస్తోంది. వైరా మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ కోసం న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల వెనుక భాగంలోని కొణిజర్ల మండలం దుద్దెపూడి రెవెన్యూ లో ఉన్న 81వ సర్వే నెంబర్ లోని రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని అధికారులు నిర్ణయించారు. అయితే అధికారుల నిర్ణయం ప్రస్తుతం వివాదాస్పదంగా మారుతుంది. ఇప్పటికే ఈ రెండు ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిపై హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉంది. 82, 83 సర్వే నెంబర్ లోని తమకు చెందిన రెండు ఎకరాల భూమిని 81 నెంబర్ లో ఉన్నట్లు చూపిస్తున్నారని దుద్దెపూడి రైతులు ఆరోపిస్తున్నారు. కోర్టు వివాదంలో ఉన్న స్థలం డంపింగ్ యార్డ్ కు కేటాయించవద్దని ఆ గ్రామానికి చెందిన కొందరు రైతులు కొణిజర్ల తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జనావాసానికి 5 కిలోమీటర్ల దూరంలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే ఆ నిబంధనలకు విరుద్ధంగా న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు కూత వేటు దూరంలో ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేందుకు అధికారులు హడావుడి చేస్తున్నారు. ఈ పాఠశాల పరిసర ప్రాంతాల్లో అనేకమంది గృహాలు నిర్మించి జీవిస్తుండగా, ప్రధానంగా వృద్ధులకు కోసం లయన్స్ ఐ కేర్ హాస్పటల్ ను గత 12 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. 10 సంవత్సరాలుగా నడుస్తున్న విద్యాసంస్థ, లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ తో పాటు ఇక్కడ నివాసం ఉన్నవారికి ఇబ్బంది కలిగించేలా మున్సిపాలిటీ అధికారులు స్థల కేటాయింపు చేసేందుకు ప్రయత్నించడం పలు విమర్శలకు దారితీస్తోంది. డంపింగ్ యార్డులో చెత్తను నిరంతరం దహనం చేయటం వల్ల పొగ విపరీతంగా కమ్ముకుంటుంది. ఈ పొగ వల్ల కూత వేటు దూరంలో ఉన్న పాఠశాలలో చదువుకున్న 1600 మంది విద్యార్థుల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. అంతేకాకుండా పరిసర ప్రాంతాల్లోని ప్రజలు పొగ దుమ్ము ధూళి దుర్వాసన వల్ల తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉంది. దుర్వాసన, పొగతో శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ విషయమై న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ మున్సిపాలిటీ కమిషనర్ కు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మరోవైపు దిద్దెపూడి గ్రామ ప్రజలు తమ గ్రామ సమీపంలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జనావాసానికి 5 కిలోమీటర్ల దూరంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. అధికారులు ఏకపక్ష నిర్ణయంతో తమ గ్రామ సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఆందోళన చేస్తామని దిద్దెపూడి గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా జనావాసంలో డంపింగ్ యార్డ్ ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు తయారుచేసిన అధికారుల తీరులో మార్పు కావాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ వైరా డివిజన్ కార్యదర్శి యర్రాబాబు మరియు వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు రైతు సంఘం జిల్లా నాయకులు కొండా రామకృష్ణ లతోపాటు అమర్లపూడి కాంతమ్మ, అమర్లపూడి, కుమారి అమర్లపూడి వెంకటమ్మ, రాణి అమరలపూడి లాజరు ,అమర్లపూడి రూబేను, అమర్లపూడి తేజ అమర్లపూడి అనిల్ , అమర్లపూడి ఆనందరావు, అమర్లపూడి మనోజ్, అమర్లపూడి రాజేష్ గుజ్జర్లపూడి ఏసోబు ,గుజ్జర్లపూడి బాలశివుడి తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది

*వైరా టౌన్ మార్చి 6 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా మున్సిపాలిటీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ,వైస్




చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కమీషనర్ గురులింగం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతిప్రణాళిక సందర్భంగా వైరామున్సి పాలిటీలో పారిశుద్య లోపం లేకుండా డ్రైనేజీ లుపరిశుభ్రంగా చేసివార్డు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా ప్రతిరోజు వార్డులో సమస్యలు తెలుసుకుని ప్రజలకు సేవలు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ గురు లింగం,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 13న పండితాపురం పశువుల సంత వేలం

**సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జున్,**

**కార్యదర్శి శంకర్**

*కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయితీ పరిధిలోని పండితాపురం కృష్ణ ప్రసాద్ పశువుల సంత బహిరంగ వేలం ను ఈనెల 13న ఉదయం 11 గంటలకు సంత ఆవరణంలో నిర్వహిస్తు న్నట్లు సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ శుక్రవారం తెలిపారు. ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు సంత నిర్వహణకు గాను వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పిసా చట్టం ప్రకారం పంచాయతీ పరిధిలోని గిరిజనులు మాత్రమే వేలంలో పాల్గొనేందుకు అర్హులన్నారు.వేలంలో పాల్గొనేవారు ధరావత్ సొమ్ము, రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.30,00,000తో పాటు సాల్వెన్సీ కింద రూ.5,00,000డిడి లేదా నగదు రూపంలో పంచాయతీ కార్యదర్శి కొమ్మినేపల్లి పేరుతో డిపాజిట్ గా చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.పాట పాడేవారు కనిష్టంగా రూ.10, గరిష్టంగా రూ.50 వరకు పాడాలని కోరారు.హెచ్చు పాటదారుడు పాడిన వెంటనే మొత్తం1/3 వంతు పైకంను అదే రోజు సాయంత్రం 4 గంటల లోపు చెల్లించాలని కోరారు.మిగిలిన మొత్తం పైకం 9 సమాన వాయిదాలలో 31 డిసెంబర్ 2026 వరకు చెల్లించాలని కోరారు.లేనియెడల హక్కులు రద్దుపరిచి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.పూర్తి వివరాలకు స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించా లని వారు కోరారు.



# ప్రజాపాలన ప్రగతి నివేదికపై అవగాహన

*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త*

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన పెంపొందించడం కోసం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం గ్రామపంచాయితీల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, శుక్రవారం నుండి ఈ నెల 15 వరకు ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలపై తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సింధు, ఎంఈఓ దామోదర ప్రసాద్, ఉపాధి హామీ పథకం ఏపిఓ సీహెచ్. కోటయ్య కార్యచీ క్రమం యొక్క వివరాలను సమావేశంలో



వివరించారు. ప్రభుత్వం మంజూరు చేసే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో పాటు నివేదిక ద్వారా పనులు చేపట్టడం కోసం కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయితీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయగా నూతనం ఎంపికైన సర్పంచ్‌లు కూడా హుషారుగా కార్యక్రమానికి హాజరయ్యారు. గెలిచిన ఆనందంతో పాటు నిధులు కూడా పంచాయతీలకు పుష్కలంగా ఉండటంతో సర్పంచ్‌ల ముఖాల్లో చిరునవ్వు కనిపించింది. ఈ కార్యక్రమంలో ఈసి అరుంధతి, మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఈఓ ఎన్‌యుఎంవి కృష్ణారావు, హౌసింగ్ ఎఈ ఆస్మా, పలువురు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఐదుగురిపై కేసు నమోదు

*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త*

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నిర్మాణంలో భాగంగా పనికోసం వెళ్ళిన ఓ వ్యక్తి కట్టర్‌కు విద్యుత్ ప్రవహించి తీవ్రగాయాలు కాగా దానికి కారకులైన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. తల్లాడకు చెందిన పఠాన్ రఫీ అనే వ్యక్తి కళ్యాణ మండపంలో జరుగుతున్న పనులను కూలీకు వెళ్ళి విద్యుత్ఘాతానికి గురయ్యాడు. దీంతో రెండు కాళ్ళు తెగి తీవ్ర రక్తస్రావం కావడంతో సంఘటనకు కారణంగా భావిస్తున్న సుతారి మేస్త్రీ కళ్యాణ మండపం నిర్వాహకులు అతనికి వైద్యం నిమిత్తం అయ్యే ఖర్చులు భరిస్తామని నమ్మబలికి సహాయం చేయకపోవడంతో గాయపడిన వ్యక్తి తండ్రి ఇబ్రహీం స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

# లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

**కాంగ్రెస్ నాయకులు ఐలయ్య**

*కారేపల్లి మార్చి 6 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మాజీ సంత చైర్మన్ అడ్డ గోడ ఐలయ్య అన్నారు. సింగరేణి మండలం రేగుల గూడెం గ్రామ పంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో శుక్రవారం పిట్టల మధు దంపతులు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం. జరిగింది. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూరేగుల గూడెం గ్రామపంచాయతీలో వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ 18 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారన్నారు . అందులో 12 నెలలు స్లాబ్ లెవల్ అయిపోవడం జరిగింది మిగతా ఇండ్లు త్వరలోనే ఎమ్మెల్యే ద్వారా ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం5 లక్షల రూపాయల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిందన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బంది ఉన్న దశలవారీగా ఇంటి బిల్లులుచెల్లిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు సమకూరుస్తుందన్నారు. లబ్ధిదారుడు మధు మాట్లాడుతూ గతంలో రేకుల షెడ్ లో నివసించామని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడంతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల వెంకటేశ్వర్లు రెడ్డబోయిన రామకోటి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి జీఎంని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్...

సత్తుపల్లి మార్చి 6 ప్రభాతవార్త:



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోనిఎన్టీఆర్ కాలనీ లోని నెలకొన్న వివిధ రకాల సమస్యలను సత్తుపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ రెహానా కమల్ భాషా, బొంతు సుమలత వేణు శుక్రవారం కలిసి వినతి పత్రం అందించారు. ఎన్టీఆర్ కాలనీలోని నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ కి సంబంధించి కరెంటు,డ్రైనేజీ, మట్టి తోలకం, సోలార్ లైట్స్ సమస్యలు పరిష్కరించమని సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి తమ కార్యాలయంలో కలిసివినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరుకుళ్ళ అప్పారావు , వార్డ్ కౌన్సిలర్లు జగన్నాధం శ్రీను , హకీమ్, శరత్ చంద్ర , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన డాక్టర్ మట్టా...**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డ్ లో లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, వార్డు కౌన్సిలర్లు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, దూదిపాల రాంబాబు, వీరివాడ అపర్ణ నాగభూషణం, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా...

సత్తుపల్లి మార్చి 6 ప్రభాతవార్త:



వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన మల్లె కేశవులు ఆదిలక్ష్మి ల కుమారుడుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో నూతన వధూవరులు మారేశ్వరరావులక్ష్మి హారిక లను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. అనంతరం కల్లూరుగూడెం గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు..



## రాజ్యసభ సభ్యులు వేం నరేంద్ర రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

సత్తుపల్లి మార్చి 6 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన వేం నరేంద్ర రెడ్డి ని, సత్తుపల్లి నియోజకవర్గశాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న ప్రత్యేక ఛాంబర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వేంనరేంద్ర రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తన హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ హక్కుల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం



పార్లమెంటులో వేంనరేంద్ర రెడ్డి బలమైన గొంతుకను వినిపిస్తారనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ, రాజ్యసభ సభ్యులు కే కేశవరావు లు ఉన్నారు.

# జూలూరుపాడు పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ అంకిత్

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 6:

మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పంచాయతీ కార్యాలయంతో పాటు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం గురించి పరిశీలన చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం మార్చి 6 నుంచి 10 వారాల పాటు ప్రతిష్ఠాత్మకంగా అమలకు శ్రీకారం చుట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలో తొలి రోజు చేపట్టిన పనుల గురించి వివరాలను ఎంపీడీవో అంకిత్ ను అడిగి తెలుసుకున్నారు. వెంట స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ తులసీరామ్, పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా ఉన్నారు.



## మాచినేనిపేటలో 23 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 6:



మండల పరిధిలోని మాచినేనిపేట గ్రామ శివారులో ఉన్న కోళ్ల ఫారం లో అక్రమంగా నిల్వ ఉంచిన 23 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి తన సిబ్బందితో కలిసి దాడి చేసి శుక్రవారం పట్టుకున్నారు. మాచినేనిపేట గ్రామానికి చెందిన గణప నరసింహారావు, జూలూరుపాడు గ్రామానికి చెందిన కొమ్మినేని నాగేశ్వరరావులు గత కొంత కాలంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారుల నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయబడుతున్న బియ్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారు. లబ్ధిదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని మాచినేనిపేట గ్రామ శివారులో గల నరసింహారావు కోళ్ల ఫారం నందు అక్రమంగా నిల్వ చేస్తున్నారు. అనంతరం రేషన్ బియ్యాన్ని అధిక ధరకు అమ్ముతూ ఎక్కువ మొత్తంలో లాభాలు గడిస్తున్నారు. పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని కోళ్ల ఫారం నందు నిల్వ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి తన సిబ్బందితో కలిసి అకస్మాత్తుగా దాడి చేశారు. కోళ్ల ఫారంలో అక్రమంగా నిల్వ ఉంచిన 23 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మండల స్థాయి వేమన శతక పద్యాల పోటీలు

కల్లూరు, మార్చి 06, ప్రభాతవార్త:



పెద్ద కోరుకొండి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు మండల స్థాయి వేమన శతక పద్యాల పోటీలు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్ట పింజర రాము అధ్యక్షతన జరిగాయి. ఈ పోటీలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై రమణయ్య ప్రారంభిస్తూ మన సమాజంలోని దురాచారాలను, మూఢనమ్మకాలను, కుల వివక్షను రూపుమాపటానికి పామరులకు సైతం అర్థమయ్యేలా తన పద్యాల ద్వారా వివరించి 17 వ శతాబ్దంలోనే సామాజిక స్పృహను చాటిన గొప్ప మహనీయుడు వేమన అని అన్నారు..నేటి సామాజిక రుగ్మతలకు అసలైన మందు అని అన్నారు. బాల్యం నుండే విద్యార్థులకు వేమన పద్యాలు వంటి నీతి పద్యాలు నేర్పించి రేపటి ఆదర్శ భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే ఆశయంతో యుపిఎస్ పెద్ద కోరుకొండి పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించామని పాఠశాల హెచ్ఎం పొట్టపింజర రాము అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు మధిర మండలంలోని శ్రీభీ మాటూరు శీతితెలుగు )ఎల్ రవికుమార్ గారు ప్రముఖ రంగస్థలం నటులు కోటిరెడ్డి గారు పాఠశాల ఉపాధ్యాయులు, ఎం వెంకటరమణ , జి సుందర్, బి. మురళీకృష్ణ,జి సక్రాం, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్ డాక్టర్ వెంకటేశ్వరరావు , శ్రీనివాసరెడ్డి,మండల ఉపాధ్యాయులు బాలాజీ నాయక్ సుధాకర్ , కె..వెంకటేశ్వరరావు, రవికుమార్, వసంత, అబ్దుల్ ఖాదర్, జానకి, ఇ. భరత్ , ఝాన్సీ, రాంబాబు, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "మహిళ ప్రపంచానికి వెలుగు"

**- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**కొత్తగూడెం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "మహిళ ప్రపంచానికి వెలుగు" అనే సందేశంతో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. మహిళా న్యాయవాదులను సన్మానిస్తూ వారి సేవలను కొనియాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జడ్జి పి. వసంత్ మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో అపారమని, న్యాయరంగంలో మహిళల ఎదుగుదల అభినందనీయం అని పేర్కొన్నారు. మహిళలు న్యాయం, సమానత్వం, ధర్మాన్ని కాపాడే శక్తిగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించబడింది. ఆయన మాట్లాడుతూ... మహిళా న్యాయవాదులకు బార్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందిస్తుందని, వారి వృత్తి అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జె. గోపీకృష్ణ, కార్యదర్శి బి. మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్ ప్రసాద్, ఆడపాల పార్వతి, కె. చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మహిళా న్యాయవాదులను సన్మానించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.




కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళల సాధికారతకు, సమాన హక్కులకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది.

# విద్యార్థి దశ నుంచే విద్యార్థులలో పరిశోధనల పట్ల అవగాహన కల్పించాలి

### ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకీరుల్లా వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త*

విద్యార్థి దశ నుంచే విద్యార్థులలో పరిశోధనల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకీరుల్లా వెల్లడించారు. "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్2026" అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే జాతీయ సదస్సు తొలి రోజైన శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ



కళాశాలలో ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకీరుల్లా, విశిష్ట అతిథిగా హాజరైన ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా హాజరైన హైదరాబాద్ బివిఆర్ఐటి మహిళ ఇంజనీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తోటకూర రమేష్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో ఇలాంటి జాతీయ సదస్సులు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో తెలంగాణలోని దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యొక్క ప్రాధాన్యత గురించి తెలుసుకోవచ్చు అన్నారు. ఇలాంటి సదస్సుల వల్ల విద్యార్థులకు పరిశోధనల పట్ల అవగాహన పెరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సు సావనీరును వారు ఆవిష్కరించారు. ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ సూర్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ వాస్తుశిల్పం లోని వైజ్ఞానిక అద్భుతాలు అనే అంశంపై ప్రసంగించారు. అలాగే, ఐఐటీ హైదరాబాద్ కు చెందిన మరొక ప్రధాన వక్త ప్రొఫెసర్ జ్యోతి రంజన్ మొహంతీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సదస్సు చైర్మన్ నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. వెంకటేశ్వర రెడ్డి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్ ఇతర అధ్యాపక బృందం, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, అధ్యాపకులు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త :*

ఇటీవల భైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, సిపిఐ మండల నాయకుడు కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ మృతి చెందింది. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు శుక్రవారం భైరవునిపల్లి గ్రామంకు వెళ్లి మృతురాలు కనక బండి సీతమ్మ చిత్రపటం వద్ద పూలు జల్లి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఉప సర్పంచ్ ఆలేటి ఉమామహేష్, నాయకులు భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అన్నారుగూడెంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు

*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి



ప్రణాళిక పారిశుద్ధ్య వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక హైస్కూల్లో వారోత్సవాలను సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ సూదా హనుమంతరావు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అవార్డుకు భూక్యా కల్పన ఎంపిక

### హర్షం వ్యక్తం చేసిన జోగ్గూడెం గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు

*కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:*

వన్యప్రాణి సంరక్షణకు నిరంతరం విధు లు నిర్వహిస్తున్న బీట్ ఆఫీసర్ భూక్యా కల్పన రాష్ట్ర స్థాయి అవార్డు కు ఎంపిఅయ్యారు. కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామానికి చెందిన భూక్యా కల్పన అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. వైల్డ్ లైఫ్ డివిజన్ మల్లారం బీట్ లో బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కల్పన ప్రస్తుతం లా కోర్స్ చదువుతున్నారు. 2012 లో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి అంకిత భావంతో పనిచేస్తున్నారు. ఈనెల 8న హైదరాబాద్ లో పిసిసిఎఫ్ చేతుల మీదు గా ఉత్తమ అవార్డును ఆమె అందుకోను న్నారు. జోగ్గూడెం గ్రామానికి చెందిన జర్పల నాగేశ్వరరావు సతీమణి భూక్య కల్పన రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక కావడంతో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి బెస్ట్ అవార్డు గ్రహీత గా నిలిచినం



దుకు తన భార్య చిన్నస్థాయి ఉద్యోగి అ యినా కూడా అటవీ వన్యప్రాణి సంరక్షణే ధ్యేయంగా ఉద్యోగంలో చేరిన నాటి నుం డి అనేక అవార్డులు పొందారని ఈ సందర్భంగా నాగేశ్వరరావు తెలిపారు. ఉత్తమ అవార్డులు తన సతీమణి స్వీకరించటం తనకు గర్వంగా ఉంది అనిపేర్కొన్నారు. ప్రస్తుతం ఫారెస్ట్ డిస్టిక్ ఆఫీ సర్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సహాయ సహకారాలతో భద్రాద్రి కొత్తగూడెం ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేషన్ జిల్లా కోర్టు లో కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ కేసులు తరఫున కోర్టు డ్యూటీ ఆఫీసర్ గా విధు లు నిర్వహిస్తున్నారు. ఆమె భర్త జరపల నాగేశ్వరరావు ఏన్కూర్ మండలం మూల పోచారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడి గా విధులు నిర్వహిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు జరపల వర్షిత, జరపల భబితా శ్రీ. తన భార్య భూక్య కల్పన రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైనందుకు ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.






# ప్రజాపాలనలో అందరిని భాగస్వామ్యులను చేయండి.

*నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:*

ప్రజా పాలనప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య



వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు వివిధ గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల అమలు లో నిరక్ష ్యం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖ అధికారులతో సమన్వయంగా కార్యక్రమాలు విజయవంతం చేసి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, వివిధ గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం విజయవంతం..

*కూసుమంచి, మార్చి 6 (ప్రభాతవార్త) :*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతం అయిందని మండల వైద్యాధికారులు సాయికుమార్, లక్షి మ్రలోహిత తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్వో) హాజరైనారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్, గైనిక్, చిన్నపిల్లల వైద్య రంగాలలో నిపుణులైన వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. జనరల్ మెడిసిన్ విభాగానికి డాక్టర్ ఎన్ రాంప్రసాద్, ఆప్తమాలజీ డాక్టర్ ఆస్మాషేక్, ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం చంద్రశేఖర్, గైనకాలజీ డాక్టర్ దివ్యశ్రీ, డెంటల్ డాక్టర్ ఎస్ సబితారాణి హాజరై ఈ శిబిరంలో మొత్తం 351 మంది రోగులకు వైద్య సేవలు అందించారని తెలిపారు. అందులో 140 మంది పురుషులు, 251 మంది మహిళలు ఉన్నారు. అలాగే 30 మంది గర్భిణీలు (ఏఎన్సీ కేసులు), 40 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. మొత్తం 110 రక్త పరీక్షలు నిర్వహించగా, 30 మంది రోగులను మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా వైద్యాధికారి డా. డి. రామారావు, అదనపు డీఎంహెచ్ వో డా. బి. చందు నాయక్, డిప్యూటీ డీఎంహెచ్ వో డా. వేణుమాధవ రావు, కుసుమంచి సర్పంచ్ కొండ కృష్ణవేణి సందర్శించి వైద్య సేవలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వైద్య సిబ్బందికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. ఈ. సాయి కుమార్, డా. ఎస్. లక్షి మ్ర లోహిత ఆధ్వర్యంలో నిర్వహించగా, స్టాఫ్ నర్సులు, ఎంఎల్ హెచ్ పీలు, హెల్త్ సూపర్వైజర్లు, ఫార్మసీ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని సహకరించారు.



# సర్కారు దవాఖానాలో..

# 'వైద్యం' మాయం..

**ప్రైవేటు గడపలో 'కాసుల' గాయం!**

**ఇల్లందు ఆసుపత్రిలో పేదల ప్రాణాలకు వెల**

**ప్రభుత్వ జీతం తింటూ ప్రైవేటు వేట..**

**నిద్రావస్థలో ఎక్స్ రే**

**డాక్టర్ గారు క్లినిక్‌లో భద్రం!**

**నొప్పితో విలవిలలాడిన బాధితులు**

**వైద్యో నారాయణో హరిః.. కానీ ఇక్కడ వైద్యుడే యమధర్మరాజుకు ప్రతిరూపమా?**

**"పేదవాడికి ప్రాణం పోయాల్సిన చోట.. పైసల కోసం ప్రాణం తీస్తున్నారా?"**




**ఇల్లందు, మార్చి 06, ప్రభాతవార్త:**
రెక్కాడితే గానీ డొక్కాడని పేదవాడు.. ఒళ్లు హూనమై, ఎముకలు విరిగి ప్రభుత్వ ఆసుపత్రి మెట్లెక్కితే, అక్కడ అతనికి ఎదురైంది వైద్యం కాదు.. ఒక దారుణమైన ఖివ్యాపారంఖి. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఈ ఉదంతం చూస్తుంటే, మానవత్వం మంటగలిసిందనిపిస్తోంది. ప్రభుత్వ ఖజానా నుండి లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్న పెద్దసార్లు, పేద రోగులను తమ సొంత క్లినిక్‌లకు కస్టమర్లుగా మార్చుకుంటున్న వైనం ఇప్పుడు నియోజకవర్గంలో సంచలనం రేపుతోంది.

### ఎముక విరిగింది.. కానీ సారు మనసు కరగలేదు!

బాధితుడు గూగులోతు నవీన్ తన మణికట్టు ఫ్యాక్చర్ కావడంతో అత్యవసరంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ విధి నిర్వహణలో ఉండాల్సి న ఆర్థోపెడిక్ డాక్టర్ (సూపరింటెండెంట్) హర్షవర్ధన్ గారు సీట్లో లేరు. కనీసం ఎక్స్‌రే తీద్దామంటే, అక్కడి మెషిన్ ఖిరిపేర్ఖి అంటూ బయట డయాగ్నస్టిక్ సెంటర్‌కు పంపించారు. బయట ఎక్స్ రే తీసుకుని తిరిగి వస్తే, ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన సలహా విని నవీన్ అవాక్కయ్యాడు. "సారు ఇక్కడ ఉండరు.. పక్కనే ఉన్న ఆయన సొంత క్లినిక్‌కు వెళ్లండి" అని ఉచిత సలహా ఇచ్చారు.

### వైద్యం కాదు.. వసూళ్ల పర్వం!



నవీన్ ఆశగా డాక్టర్ సొంత క్లినిక్‌కు వెళ్లగా, అక్కడ అసలు రంగు బయటపడింది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా జరగాల్సి న చికిత్సకు, అక్కడ ఏకంగా 4,000 రూపాయలు డిమాండ్ చేశారు. "సార్.. నేను నిరుపేదను, అంత ఇచ్చుకోలేను" అని వేడుకున్నా డాక్టర్ మనసు కరగలేదు. చివరకు నొప్పితోనే ఆ బాధితుడు కన్నీళ్లు పెట్టుకుంటూ ఇంటికి వెళ్ళిపోవడం ప్రభుత్వ వైద్య వ్యవస్థకే సిగ్గుచేటు.

### కాలు విరిగితే.. కనీస కట్టు కూడా లేదాయె!

మరో బాధితుడు రఘు కాలు ఫ్యాక్చర్ అయ్యి వస్తే, అతనికి కనీస చికిత్స అందించకుండా, ఒక సూది వేసి రెండు మాత్రలు ఇచ్చి.. "ఇక్కడ కుదరదు.. ఖమ్మం వెళ్ళిపో" అని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అంటే ప్రభుత్వ ఆసుపత్రి కేవలం ఖిరిఫరల్ సెంటర్ఖి గానే మారిందా? అన్న అనుమానం కలుగుతోంది. డ్యూటీ సమయంలో డాక్టర్ తన సొంత క్లినిక్‌లో ఉండటం చట్టవిరుద్ధం కాదా? ఎక్స్‌రే మెషిన్లు ఎందుకు ఎప్పుడూ రిపేర్‌లోనే ఉంటాయి? అది ప్రైవేటు సెంటర్లకు లాభం చేకూర్చడానికేనా? ప్రభుత్వ మెడిసిన్ పక్కన పెట్టి, పేద రోగులను బయట క్లినిక్‌లకు పంపే నెట్‌వర్క్ వెనుక ఉన్నదెవరు?

### ఆగ్రహిస్తున్న బాధితులు చర్యలకు డిమాండ్!

ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, పేదలను పీల్చి పిప్పి చేస్తున్న ఇటువంటి డాక్టర్లపై తక్షణమే విచారణ జరిపి, వారిని విధుల్లోంచి తొలగించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ గారు, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఇల్లందు ఆసుపత్రిపై దృష్టి సారించి, పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. "ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టకపోయినా పర్లేదు.. కానీ ఆయువు కోల్పోతున్న పేదవాడిని కాసులు అడిగి చంపకండి అని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జూలూరుపాడు పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ అంకిత్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 6**
మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పంచాయతీ కార్యాలయంతో పాటు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం గురించి పరిశీలన చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్దే



లక్ష్యంగా ప్రభుత్వం మార్చి 6 నుంచి 10 వారాల పాటు ప్రతిష్టాత్మకంగా అమలకు శ్రీకారం చుట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలో తొలి రోజు చేపట్టిన పనుల గురించి వివరాలను ఎంపీడీవో అంకిత్ ను అడిగి తెలుసుకున్నారు. వెంట స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ తులసీరామ్, పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా ఉన్నారు.




# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 6 ప్రభాతవార్త**
అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులను సమగ్ర ప్రణాళికతో అమలు చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య ఆరోగ్య సేవల విస్తరణ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం తదితర కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కోతులు, వీధి కుక్కల సమస్యలను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సమస్యల పరిష్కారానికి 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ టాక్స్ వసూళ్లను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. రహదారుల భద్రతను మెరుగుపరచేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని, విద్యార్థులకు అందించే భోజన వసతులపై కూడా అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యూరియా ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు బాల్య వివాహాలు బ్రతుకు ఆగం కార్యక్రమం కింద విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. మహిళా సాధికారత దిశగా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మొక్కలు నాటడం, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల మంజూరు, ప్రతి మహిళను స్వయం సహాయక సంఘ సభ్యురాలిగా చేర్చే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత శాఖల అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల అమలును జిల్లా స్థాయిలో స్వయంగా పర్యవేక్షి స్తామని, అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొని ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

# జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ...

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 6 ప్రభాతవార్త**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 7,605 మంది విద్యార్థులు కేటాయించగా, 7,435 మంది హాజరయ్యారు, 170 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల సందర్భంగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, పరీక్షలు సజావుగా సాగినట్లు ఆయన తెలిపారు. తదుపరి రోజు పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు .

# పదిలో 10/10 సాధించండిలా..

## పట్టుదలే పెట్టుబడి..

## సమయపాలనే రక్షణ..

## పక్కా ప్రణాళికే మార్గం.

**ఏన్కూరు,మార్చి 06, ప్రభాతవార్త :**

ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చి14వ తేదీ నుండి ప్రారంభం కానున్నా యి.మంచి జీపీఏ సాధించాలనే ఆలోచన ప్రతి విద్యార్థికి ఉంటుంది.జీవితాం తం ఉపయోగపడే పదవ తరగతి మార్కులు ఎంతో అవసరం అనే విషయా న్ని విద్యార్థి గుర్తించాలి.పక్కా ప్రణాళిక..సమయపాలన..పట్టుదల ఉంటే కనీ సం ఇప్పటి నుంచి చదివినా ఎక్కువ మార్కులు సాధించే అవకాశం విద్యార్థు లకు ఉంది.

### - పాస్ గ్యారెంటీ కావాలంటే ఇలా చేస్తే సరి..

ఇంత వరకు సంబంధిత సబ్జెక్టులు తెరవని విద్యార్థులు కొద్దిపాటి ప్రణాళికతో అన్ని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు.80:20 ప్రకారం అత్యధిక మార్కులను అందించే ప్రశ్నలు కొన్ని ముఖ్యమైన చాప్టర్ ల నుంచి వస్తాయి. విద్యార్థులు వారి వారి సబ్జెక్టు ఉపాధ్యాయులను కలిసి గత మూడేళ్లగా పబ్లి క్ పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు విశ్లేషిస్తే ఏయే చాప్టర్ల నుంచి ఎక్కువ ప్రశ్నలు ఇవ్వ బడ్డాయో తెలుసుకోవచ్చు.ఇలా చూసినట్లయితే సగం చాప్టర్ లు చదివిన.. ప్రతి సబ్జెక్టులో మంచి ఫలితాలను సాధించవచ్చు.ఈ చాప్టర్ ల వరకు వచ్చి న ప్రశ్నలను కచ్చితంగా చదివి వాటిని తిరిగి రాసే విధంగా విద్యార్థులు తర్ఫీ దు పొందాలి.లెక్కలు వంటి సబ్జెక్టులలో గతంలో వచ్చిన ప్రశ్నలలో అంకెలు మార్చి ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి.ఇప్పటి నుంచైనా ఉదయం గం. 4:30ల నుంచి రాత్రి గం.10:00ల వరకు టీచర్ ల సలహాలతో ఖచ్చితమైన టైం టే బుల్ ను ఏర్పాటు చేసుకుని చదవాలి.సాయంత్రం సమయంలో అంటే..సా యంత్రం గం. 4:00లు ఆ సమయంలో ఓ అరగంట నిద్రపోయి లేచినట్లయి తే మనస్సు కుదుటపడి ఏకాగ్రతతో చదవ వచ్చు.తమకు కష్టంగా ఉన్న సబ్జె క్టులలో ఎక్కువ సమయాన్ని కేటాయించి తాము తేలికగా భావించే సబ్జెక్టుల కు తక్కువ సమయం కేటాయించినా సరిపోతుంది.ఈ సమయములో విద్యా ర్థులు మొబైల్ ఫోన్లు..మొబైల్ గేములు..టీవీ..సామాజిక మాధ్యమాలు వం టి వాట్సా ప్..ఫేస్ బుక్ తదితర వాటికి దూరంగా ఉంటూ ఉండాలి.అనవస రమైన ఆందోళనకు విద్యార్థులు గురి కాకూడదు.పదవ తరగతి పరీక్షలే జీవి తంలో చివరి పరీక్షలు కాదనే విషయాన్ని గ్రహించాలి.మానసికంగా ఆందోళన చెందుతున్న విద్యార్థులు..టీచర్లు..తల్లిదండ్రులు తమ తరగతిలోనే బాగా చ దివే విద్యార్థులను సంప్రదించి సలహాలు స్వీకరించాలి.

**10/10 సాధించండి ఇలా ..**

బాగా చదివే విద్యార్థులు 9 జీ పీ ఏ పాయింట్లకు సులభంగానే చేరుకుంటా రు.10/10 సాధించాలంటే మాత్రం వారు ఖచ్చితంగా ప్రణాళికలను రూపొం దించుకోకుంటే ఇబ్బందులు పడే అవకాశం ఉంది.బాగా చదివే విద్యార్థులు ప్రతిరోజు ఒక నిర్దిష్టమైన సమయంలో మోడల్ పేపర్లను వ్రాయాలి.ఆయా ప్ర తులను సంబంధిత సబ్జెక్టు టీచర్ ల ద్వారా మూల్యాంకనం చేయించుకోవా లి.బిట్ పేపర్ లో ఎక్కడ మార్కులు తగ్గుతున్నాయో..ఏ ఏ చాప్టర్లలో తాము ఒక రకమైన తప్పులు చేస్తున్నామో గుర్తించాలి.తాము తప్పులు చేసే విష యాలపై ఎక్కువ దృష్టి సారించాలి.రియల్ నెంబర్స్..పాలినమియెల్స్..ట్రిగ్ నామెట్రీ వంటి అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి.కూడిక..తీసివేత బాగాహారం..హెచ్చువేతలు..ఎల్ సీఎం చేయడం వచ్చిన విద్యార్థులు లెక్కల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకునేందుకు అవకాశం ఉంది.సాంఘిక శాస్త్రంలో.. సంభావిత..వ్యాఖ్యాన..అవగాహన విషయాలను తెలుసుకునే విధంగా ప్రశ్న పత్రం ఉండే అవకాశం ఉంది.మ్యాప్ పాయింటింగ్ పై పట్టు సాధించాలి.భార తదేశ భౌగోళిక స్థితిగతులు..ఆర్థిక స్థితిగతులు..వాతావరణ..నీటి వనరులు ప్రపంచ యుద్ధం..భారత రాజ్యాంగం..స్వాతంత్ర్య భారతంలో మొదటి 30 సంవత్సరాలు..ప్రస్తుత సామాజిక పోకడలు వంటి అంశాలపై పట్టు ఉన్నట్ల యితే 10/10 జీపీఏ సాధించడం సులభం.బయాలజీలో..బొమ్మలను కచ్చి తంగా ప్రాక్టీస్ చేయాలి.ఇప్పటి నుంచి రోజుకు ఒక చాప్టర్ చొప్పున చదవాలి. బిట్ పేపర్ లో మంచి మార్కులు సాధించేందుకు టెస్ట్ బుక్ ను చదివితే మం చిది.ఆంగ్లంలో.. మంచి మార్కులు సాధించేందుకు పార్ట్స్ ఆఫ్ స్పీచ్.. డైరెక్ట్.. ఇన్ డైరెక్ట్ స్పీచ్..యాక్టీవ్ వాయిస్..పాసీవ్ వాయిస్..క్వశ్చన్ ట్యాగ్స్ పై అవ గాహన కలిగి ఉండాలి.క్రియేటివ్ రైటింగ్ నందు సరళమైన భాషను ఉపయో గించాలి.ప్రతి ప్రశ్నను సరిగా అర్థం చేసుకుంటే..సగం మార్కులు వచ్చినట్లే. భౌతిక శాస్త్రంలో..సమాధానాలు రాసే సమయంలో ఖచ్చితంగా యూనిట్లు రాయాలి.బొమ్మలు గీసి..భాగాలను పూర్తిగా విశదీకరించాలి.టెస్ట్ బుక్ లోని ఉదాహరణలు లెక్కలను చేస్తే మంచి మార్కులను పొందవచ్చు.ఈ విషయాలను మర్చిపోకండి..పరీక్షకు హాల్ టికెట్..రెండు పెన్నులు..పెన్సిళ్లు.. స్కేల్ తీసుకువెళ్లడం మర్చిపోరాదు. కొట్టి వేయాల్సిన సందర్భంలో ఒక గీత తోనే కొట్టి వేయాలి. ప్రశ్న పత్రం పూర్తిగా చదివిన తర్వాతే జవాబులు రాయడం ప్రారంభించాలి.సోషల్ వంటి సబ్జెక్టులో పాయింట్లు వారీగా వ్రాస్తే మంచి మార్కులు వస్తాయి.తెలుగు ఇంగ్లీష్ హిందీ సబ్జెక్టులలో గ్రామర్ పై పట్టు ఉండాలి.ఇప్పటినుంచి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి..మంచి ఆహారాన్ని తీసుకోవాలి.ఎండాకాలం కావడంచే అధికంగా మంచినీటిని సేవించాలి. ఏది ఏమైనాప్పటికీ విద్యార్థులు పట్టుదలతో ప్రణాళికతో చదివితే విజయం తథ్యం.

# సమన్వయంతో గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

## ప్రతిష్టాత్మకంగా కార్యాచరణ ప్రణాళిక అమలు కావాలి

### వైరా ఎమ్మెల్యే డిపిఓ

**కారేపల్లి మార్చి 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక అమలులో పంచాయతీ కార్యదర్శులుసర్పంచులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వైరా శాసనసభ్యులు మాలతి రామదాసు నాయక్ అన్నారు. మండల పరిధిలోని అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల రైతు వేదిక నందు శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు ఉప సర్పంచ్లు కార్యదర్శులతో అవగాహన సదస్సు ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదలే లక్ష ్యంగా పనిచేయాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. ఏప్రిల్ నెలలో మరి కొంతమంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఈ నెల 6 నుంచి మే 31 వరకు ఏ రోజు ఏ పని పూర్తి చేయాలో స్పష్టమైన గడువు విధిస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారుప్రజా సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థంగా అందించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ లలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భవన నిర్మాణాలు, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితరలు అంశాలు పూర్తి చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ కు సంబంధించి జిల్లాలో గ్రామపంచాయతీలకు 54 కోట్ల రూపాయలు రెండు విడతలగా జమ అయ్యాయి అన్నారు. మిగతా ఆరు విడతలు రాబోయే నెలల్లో జమవుతాయన్నారు. వాటిని 23 24 సంవత్సరానికి సంబంధించి పారిశుధ్యం మంచినీటి వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా రావాల్సి ఉంటుందన్నారు పాలక వర్గాలు పంచాయతీ కార్యదర్శులు వ్యవహరించకూడదు అన్నారు. గ్రామపంచాయతీలలో ఇంటి పన్నుల బకాయిలు పూర్తిగా వసూలు చేయాలన్నారు. మొండి బకాయిలు ఉంటే జప్తులు చేయాలని సూచించారు. కార్యదర్శులు తప్పనిసరిగా ఆయా పంచాయతీలకు ఉదయం ఏడు గంటలకు రావాల్సి ఉంటుందన్నారు. పది రోజులు ఆయా పంచాయతీలలో కూలీలను ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామ సభలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సి న అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష ్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో రోజువారి నిర్వహించే కార్యక్రమాల్లో నిరక్ష ్యల్ల వహించవద్దని జిల్లా అధికారులు పరిశీలనకు వస్తారని సూచించారు. శుక్రవారం సర్పంచులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ హౌసింగ్ ఏఈ నాగేందర్ స్వప్న పి ఆర్ ఏ ఈ రాజేష్ మండల వైద్యాధికారి సురేష్ ఎంఈఓ జయరాజు అగ్రికల్చరల్ అధికారి బట్టు శంకర్ సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గిన శ్రీనివాస్దిశా కమిటీ సభ్యులు పోలంపల్లి సర్పంచ్ హేమలత బాలాజీ సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ అ ప్పాయి గూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడు

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.

**కారేపల్లి మార్చి 6 ప్రభాతవార్త**

వ్యవసాయ కూలీలు రైతాంగ కార్మిక వర్గం లాంటి అన్ని వర్గాలపై తన దాడిని ఎక్కిపెట్టిందని హక్కుల కోసం కోసం పోరాడే సమయం ఆసన్నమైందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు.శుక్రవారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం డివిజన్ ప్రథమ మహాసభ సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో అమరుడు లక్ష్మీ ్మనరసు నగర్ లో కూరాకుల నరసయ్య అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా డివిజన్ అధ్యక్షులు కూరాకుల నరసయ్య జండా ఆవిష్కరించారు ఈ మహాసభకు ప్రారంభ ఉపన్యాసకులుగా గుమ్మడి




నరసయ్య పమాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అనేక చట్టాలను మార్చి కొత్తవి చేసి ప్రజలను పీడిస్తుందని. యాట రెండు కోట్ల ఉద్యోగాల మాట అటకెక్కిందని. నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఖాతాలో వేస్తామని ప్రజలను దగా చేసిన ప్రధానిగా మోడీ నిలిచారని. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని. భారతదేశం వెలుగు పోతుందని తెగ ప్రచారం చేసుకుంటున్నా భారత పాలకులు ఆకలి సూచికల్లో 127 దేశాల్లో 105వ స్థానంలో ఉన్నదని అంటే మన పరిస్థితి ఏంటో అర్థం అవుతుందని గుమ్మడి నరసయ్య అన్నారు. ఈ మహాసభలో కార్యదర్శి కే లో పాపారావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. వివిధ కారణాలతో రైతాంగ. కార్మిక పోరాటాలలో అమృతం పొందిన అమరవీరులకు సంతాపం తెలియజేశారు.మహాసభలో ఖమ్మం డివిజన్ అధ్యక్షునిగా కూరాకుల నరసయ్య. ఉపాధ్యక్షులుగా చల్ల రాజు. ప్రధాన కార్యదర్శిగా కే లోతు పాపారావు. సహాయ కార్యదర్శిగా కోడెం సీతారాములు. కోశాధికారిగా ఎస్.కె హుస్సేన్ బి తో పాటు 16 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. మహాసభ కొత్తగా తెచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ. టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్. ఏఐపీకే ఎంఎస్ నాయకులు చల్ల రాజు. రావుల నాగయ్య. మేక రామనాథం. పొట్లపల్లి కృష్ణ. కోడం సీతారాములు. గుమ్మడి ఎర్రయ్య. గుమ్మడి సరోజిని. అనసూర్య. సీత. సమ్మక్క. సత్తిరెడ్డి. సక్రు. రాము. రమణ తదితరులు. పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## కెప్టెన్ బంజర సర్పంచ్ అచ్చమ్మ

**కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:**

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ సర్పంచ్ అరెం అచ్చమ్మ కోరారు.శుక్రవారం మర్రిగూడెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ కమిటీ ( ఏఎల్ఎంఎస్ సి ) సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.పిల్లల ఆరోగ్య సంరక్షణకు నాణ్యమైన పౌష్టికాహారము,ఆటపాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందన్నారు.మానిటరింగ్ కమిటీ బాధ్యతగా వ్యవహరించాలని తద్వారా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని కోరారు.అంగన్వాడి సేవలు,మానిటరింగ్ కమిటీ విధులు, బాధ్యతల ను ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మీ ్మ వివరించారు.ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శి గోపిక, అంగన్వాడీ టీచర్ దుగ్గి పాపారాణి, తల్లులు, గర్భిణీలు, పిల్లలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- 30 ద్విచక్ర వాహనాలను అదుపులోకి**

**- వాహనదారులకు పట్టణ సీఐ కౌన్సిలింగ్**

**మధిర మార్చి 6 ప్రభాతవార్త :**

మోటార్ వాహనాల చట్టాన్ని ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపారు. సిఐ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ట్రాఫిక్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్సైలు కిషోర్ నవీత సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలను నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం,సరైన ధ్రువీకరణపత్రాలు లేకపోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. నిబంధనలు అతిక్రమించిన సుమారు 30 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాలను పోలీస్ స్టేషన్ కు తతరలించి వాహనాల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని



అన్నారు. లైసెన్స్ లేని వారు పిల్లలు మైనర్లు నిరక్ష ్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం తో పాటు క్షతగాత్రులయ్యే పరిస్థితులు ఉంటాయని దీనివలన ఆయా కుటుంబాల్లో తీవ్ర వేదనలు నష్టాలు నెలకొంటాయని తెలిపారు.వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. పట్టుబడినవాహనదారులు తమ వాహనానికి సంబంధించిన ఒరిజినల్ పత్రాలను చూపించి,తగు విచారణ అనంతరం వాహనాలను తీసుకెళ్లాలని సూచించారుఇకపై నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరినీ ఉపేక్షి ంచేది లేదని స్పష్టం చేశారు

# పారిశుద్ధ్య పనులతో ప్రారంభమైన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**- పారిశుద్ధ్య పనులలో పాల్గొన్న అధికారులు, సర్పంచ్‌లు**

**అశ్వాపురం,ప్రభాతవార్త,మార్చి 06;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులతో ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి 12 వరకు గ్రామాలలో అభివృద్ధి,పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ముత్యాలరావు తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రభుత్వ సముదాయాలను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టి పరిసర ప్రాంతాలలో చెత్తను సేకరించారు.గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రజలు సైతం విధిగా సహకరించాలని అధికారులు సూచించారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులు, గ్రామపంచాయతీ సిబ్బంది,స్థానిక ప్రజా ప్రతినిధులు



పారిశుద్ధ్య ప్రతిజ్ఞ చేశారు.గొందిగూడెం గ్రామ పంచాయతీ లో ఎంపిడిఓ ముత్యాలరావు పాల్గొన్నారు.అన్ని గ్రామ పంచాయతీ లలో మొదలైన ఈ కార్యక్రమం ఆయా పంచాయతీ లలో స్థానిక సర్పంచ్ లు, ఉపసర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, అంగన్ వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు వివోఏలు డ్వాక్రా మహిళలు, మల్టీ పర్పస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఒకే వేదికపై 220 జంటలకు పెళ్లిళ్లు

**- మణుగూరులో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు**

**- సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**- దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంట రాధ**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 06:**



మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారం గ్రామంలో శుక్రవారం దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో అవధూత దత్త పీఠం మైసూర్ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులతో 220 జంటలకు



సామూహిక వివాహాలను జరిపించారు. ఈ సందర్భంగా దానధర్మ ట్రస్టు చైర్మన్ గంటా రాధ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సామూహిక వివాహ మహోత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క జంట వివాహం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు, అత్యంత వైభవంగా వివాహ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ట్రస్ట్ ఆధ్వర్యంలో చేసినట్లు, ఒకే వేదిక పైన 220 జంటలు ఒకటైనట్లు ఆమె తెలిపారు. అవధూత దత్త పీఠం శ్రీ శ్రీ గణపతి సచ్చితానంద స్వామి,వేద సంకల్పం వారివారి ఆశీస్సులతో వివాహాలు నిర్వహించమన్నారు.నాలుగు రాష్ట్రాల నుండి ఆదివాసి వచ్చిన నూతన వధూవరులకు వివాహాలు జరిపించామన్నారు. అవధూత దత్త పీఠం నుండి రాజశేఖర్ శ్రీపాల్ రెడ్డి, పూర్ణిమ రాజు వివాహాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారని, వివాహ కార్యక్రమానికి హాజరైన వారికి భోజనం వసతి కల్పించామన్నారు. దీనికి సహకరించిన అన్నారం గ్రామస్తులకు, పుర ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త మార్చి06:**

మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్ గ్రామం లో శుక్రవారం శ్రీకృష్ణ మందిరం నందు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ పూజ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వినాయక పూజలో పినపాక పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి నూకారపు రమేష్, పార్టీ నాయకులు వట్టం రాంబాబు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, ఆవుల నరసింహారావు, అక్కి నరసింహారావు, వెంకటేశ్వర్లు, నాగేంద్ర బాబు, యదలపల్లి శారద, మణుగూరు మండల, పట్టణ యూత్ అధ్యక్షులు బోశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్, ఆవుల శ్రీనివాస్, జక్కం రంజిత్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహిళను వేధించిన కేసులో జైలు శిక్ష

**ఇల్లందు, మార్చి6, ప్రభాతవార్త:**

2018లో ఓ మహిళను వేధించిన కేసులో ఎర్రుల కృష్ణ అనే వ్యక్తికి ఏడాదిన్నర జైలు శిక్ష, రూ. 5వేల జరిమానా విధిస్తూ శుక్రవారం ఇల్లందు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి తీర్పు ఇచ్చారు. ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ అనిల్ కుమార్ వాదించారు. కోర్టు సీడిఓ సురేష్, కోర్టు పోలీస్ సిబ్బంది అనంతరాములు వ్యవహరించారు.

# పట్టా భూముల పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలు

**- సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి06:**



మణుగూరు మండలం లో పట్టా భూముల పేరుతో అక్రమంగా గోదావరిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని, ఇందుకు సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ అన్నారు.మణుగూరులోని రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం గోదావరి నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని అన్నారు. పట్టాభూముల పేరుతో గోదావరిలో అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం పంటలు పండుతున్న భూముల పేరున ఇసుక తవ్వకాలు చేపట్టవచ్చని అనుమతులు ఇచ్చిన రెవిన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక మేటలే లేని భూములకు అనుమతులు పొంది గోదావరి నదిలో సుమారు 25 అడుగుల వరకు లోతుగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక ర్యాంపులను వెంటనే మూసివేయాలని కోరారు. మణుగూరు మండలం లో జరుగుతున్న అక్రమ ఇసుక క్వారీలపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి గోదావరిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను నిలిపివేయాలని, ఇంతకు ముందు గోదావరిలో జరిపిన ఇసుక తవ్వకాలకు కూడా జరిమానా విధించాలని అన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలపై టిజిఎండిసి జిల్లా అధికారులు, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, డేరంగుల, సుజాత, రెడ్డిబోయిన రేణుక, లక్కింశెట్టి హేమలత, డాకూరి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శుక్రవారం నేత్రానంత పర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యా న్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన అర్చకులు మధుసుధానాచార్యులు శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగ ళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగి సింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపో యారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు అక్షింతలు పంపిణీ చేశారు.

